17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
సోమవారం 20 నవంబర్ 2023 | పేజీలు : 15

ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు గురైతే...

# సీ-విజిల్ ద్వారా ఫిర్యాదు చేయండి



- వంద నిమిషాల్లో తక్షణ చర్యలు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 19) : జిల్లాలో శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినట్లయితే ప్రజలు ఎన్నికల కమిషన్ ప్రత్యేకంగా రూపొందించిన 'సీ – విజిల్' యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం తెలిపారు. సీ – విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులో ఫిర్యాదుదారు ఫోన్ నెంబర్, వివరాలు లేకుండా ఫిర్యాదు చేయవచ్చున్నారు. ఎన్నికల సమయంలో డబ్బు, బహుమతులు, మద్యం పంపిణీ, అనుమతి లేకుండా ప్రైవేటు ఆస్తులపై పోస్టర్లు, ప్రచారం, ఓటర్లకు బెదిరింపులు, రాత్రి పది గంటల తర్వాత ప్రచారం మిగతా 2లో

ఇబ్రహీంపట్నంలో...

# కారు దూకుడు

- సంక్షేమం, అభివృద్ధి బీఆర్ఎస్ నినాదం
- ప్రజల బాగోగులే సీఎం కేసీఆర్ విధానం
- ప్రజలారా... ఆలోచించండి
- ఎల్లప్పుడు అందుబాటులో ఉండేటోళ్లకు ఓటేయండి
- ఎన్నికలప్పుడొచ్చే కాంగ్రెసోళ్లకు కాదు
- ప్రచార కార్యక్రమంలో మంచిరెడ్డి కిషన్‌రెడ్డి





ఇబ్రహీంపట్నం (యాచారం), మేజర్‌న్యూస్ (నవంబర్ 19) : ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. గ్రామాల్లో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది. ప్రచారంలో భాగంగా ఆదివారం పోల్కంపల్లి, ఏండ్లగూడ, నాయినంపల్లి, జోజోన్ భాయ్, మాన్యగూడ తదితర గ్రామాల్లో నిర్వహించిన రోడ్ షోలు విజయవంతమయ్యాయి. బీఆర్ ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డితో నియోజకవర్గం ఇంచార్జీ మహేశ్వ రం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి, సంక్షేమ పథకాల గురించి తమ ప్రసంగంలో వివరించారు. ఇబ్రహీంపట్నంలో మూడుసార్లు ఓడిపోయి న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డికి మరోసారి పరాజయం తప్పదని మంచిరెడ్డి ఎద్దేవ చేశారు. నియోజకవర్గంలో ఇంకా ఎన్ని సార్లు పోటీ చేసిన ఓడిపోవడం ఖాయమని కిషన్‌రెడ్డి జోశ్యం పెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పల్లెలను, ప్రజలను పట్టించు కోని నాయకులు ఇప్పుడు ఏం చేస్తారో అర్థంకాని పరిస్థితుల్లో మిగతా 2లో

అభివృద్ధి కొనసాగేందుకు...

# బీఆర్ఎస్‌కు మద్దతివ్వండి

- ప్రజలకోసం పనిచేసే మీ నాయకురాలిని మళ్లొక్కసారి ఆశీర్వదించండి
- కర్ణాటకలో చెల్లని హామీలు కర్ణాటకలో చెల్లని హామీలు ఇక్కడెట్ల చెల్లుతాయి
- బీజేపీ, కాంగ్రెస్ మాయ మాటలు నమ్మొద్దు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ అభివృద్ధికి పాటుపడుదాం
- రానున్న ఎన్నికల్లో కేసీఆర్ కారుకు ఓటేసి పట్టం కట్టండి
- ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మంత్రి సబితా రెడ్డి



ప్రచారంలో భాగంగా ప్రజలకు అభివాదం తెలుపుతున్న సబితారెడ్డి 2లో

# బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నేతలు

కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రకాశ్‌గౌడ్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 19) : రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్ మండలం జూకల్ గ్రామంలో దాదాపు వందమంది బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ బీఆర్ఎస్ అభ్యర్థి తాజా మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ప్రధానంగా... వార్డు సభ్యులు కోడూరు శేకర్, కోడూరు ప్రభాకర్, కత్తుల సంపత్, కత్తుల మధు, కత్తుల లింగం, రాళ్లబండి అనిల్ గౌడ్, రాళబండి శేకర్ గౌడ్, బుడుగు మహేందర్, కొయ్యాడ సత్తయ్య, కోడూరు అశోక్, కత్తుల యాదయ్య, కళెం సుమన్, కోడూరు నితిన్, చింతల బన్నీ, మహమ్మద్ మిగతా 2లో

# అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు

మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్



మోమిన్‌పేట్,మేజర్‌న్యూస్ (నవంబర్ 19): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి ప్రసాద్‌కుమార్ తెలిపారు. ఆదివారం మోమిన్‌పేట్‌లో ప్రచారం కొనసాగిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గ్యాస్ సిలిండర్. రూ.500 కే అంది స్తామని అన్నారు. కెసిఆర్ గత ఎన్నికల్లో కల్లి బొల్లి మాటలు చెప్పి గెలిచి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని చెప్పి ఓట్లు వేయించుకొని ముఖ్యమంత్రి అయ్యాడన్నారు. కానీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మాత్రం ఏ గ్రామంలో ఇవ్వ లేదన్నారు చదువుకున్న వారికి ఉద్యోగం ఇంటికో ఉద్యోగం ఇస్తానని మాట తప్పడు అని ఇలాంటి ముఖ్యమంత్రికి ప్రజ లు బుద్ధి చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి రైతు భరోసా గృహ జ్యోతి ఇందిరమ్మ ఇల్లు చేయూత యువ వికాసం పథకాలపై మొదటి సంతకం చేస్తానని హామీ ఇచ్చారు. మాయ మాటలు చెప్పి రెండుసార్లు అధికారం కైవసం చేసుకున్న కెసిఆర్ ఈ పదేళ్లలో ఇండ్ల స్థలాలు కానీ ఇండ్లు కానీ ఇవ్వలే దన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి ఇందిరమ్మ రాజ్యం రావాలంటే చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరోత్తం రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్, నాయకులు మహేందర్ రెడ్డి, సుభాష్ గౌడ్, మహంత్ స్వామి, సిరాజుద్దీన్, ఉప సర్పంచ్ నరేష్, రవిసురేందర్, పి మల్లారెడ్డి, రామకృష్ణారెడ్డి, మహేందర్ చారి, నర్సింలు, బాగ్దాద్, ఏ రాజ్ పాషా, హాజీ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు గురైతే...

## సీ–విజిల్ ద్వారా ఫిర్యాదు చేయండి

**మొదటిపేజీ తరువాయి...** తదితర వాటిపై సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. యువత ఓటు తప్పనిసరిగా వేయాలని, ఓటు వేసే సామాజిక బాధ్యతను ఎప్పటికి మరువ కూడదని పేర్కొన్నారు. సీ- విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులకు 100 నిమిషాలలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎన్నికలలో విద్వేష ప్రసంగాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన, అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, ఇతర ఉల్లంఘనలపై సీ- విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుని ఫోన్ నెంబర్, వివరాలు గోప్యంగా ఉంటాయని ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఓటర్లను మభ్యపెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినట్లయితే వాటిని లైవ్ ఫొటోలు, లైవ్ వీడియోలు తీసి సీ – విజిల్ యాప్ ద్వారా పంపాలని తెలిపారు. ప్రజలు, ఓటర్లు సీ- విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై వంద నిమిషాలలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, లైవ్ ఫోటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్లోడ్ చేసే సమయంలో జీపీఎస్ ఆన్లో ఉంచాలని... జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా ఆటోమేటిక్‌గా లోకేషన్ నమోదవుతుందని సభలు, సమావేశాల్లో విద్వేషపూరిత ప్రసంగాలు చేసినా పార్టీ అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలను, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించినా, ఇతర ఎన్నికల ఉల్లంఘనలపై లైవ్ ఫోటోలు, వీడియోలు సీ – విజిల్ యాప్ ద్వారా పంపాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం తెలిపారు. జిల్లాలోని యువత సీ – విజిల్ యాప్ ను ఉపయోగించి ఎన్నికల్లో జరిగే అక్రమాలను, ఉల్లంఘన లను తమ దృష్టికి తీసుకుని రావాలని, 24 గంటలు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం నుండి సీ- విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. సి-విజిల్ యాప్ ను తమ ఫోన్లలో ప్లే-స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అప్లోడ్ చేయాలని, సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి, వంద నిమిషాలలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు సీ- విజిల్ యాప్ ద్వారా 243 కేసులు నమోదు కాగా వాటిని ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు పరిష్కరించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం తెలిపారు.

ఇబ్రహీంపట్నంలో...

## కారు దూకుడు



**మొదటిపేజీ తరువాయి...** ఉన్నారని అన్నారు. కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు లభిస్తుందని, పంట పెట్టుబడి కోసం రైతు బంధు, అకాల మరణం చెందిన రైతు కుంటుంబాన్ని ఆదుకునేందుకు రూ.5 లక్షల రైతు భీమాతో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి దేశంలోనే తెలంగాణను నెం.1 స్థానంలో నిలిపారని వివరించారు. అతీగతీ లేని ఆరు గ్యారంటీలతో ప్రజలకు మాయమాటలు చెబుతున్న కాంగ్రెస్ నేతలు ఇంకా విజయం సాధించక ముందే అబ్దుల్లా పూర్‌మెట్ మండ లంలో వసూళ్ల పర్వానికి తెరలేపారని ఆరోపించారు.

**వందల కోట్లతో అభివృద్ధి చేశా**

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నుంచి వందల కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చానని మంచిరెడ్డి వివరించారు. గ్రామాల్లోని అభివృద్ధిని చూడండీ... ఎల్లప్పుడు మీకు అందుబాటులో ఉండే నాయకున్ని ఎంచుకోండి తప్పా... ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎన్నికల సమయంలో వచ్చే కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దని మంచిరెడ్డి అన్నారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, ఇక ముందు అధికారమిచ్చినా వాళ్లు చేసేదేమీ ఉండదని ఎద్దేవ చేశారు. తలలో నాలుకలా ప్రజల్లో ఉంటూ.. మీ అందరి కష్ట సుఖాలను పంచుకునే అవకాశాన్ని మళ్లొక్కసారి కల్పించాలని, కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

**పార్టీలో చేరిన పలువురు నేతలు**

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మంచాల మండలంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానని ఈ సందర్భంగా మంచిరెడ్డి భరోసా ఇచ్చారు. ప్రతి కార్యకర్త శక్తి వంచనలేకుండా కష్టపడుతూ... ఎల్లప్పుడు ప్రజల్లో ఉంటూ... కారు గుర్తుకు ఓటు వేసే విధంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఏదేమైనా నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే మళ్లోసారి మంచిరెడ్డి విజయం సాధించాలని ప్రజలంతా కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ, పోల్కంపల్లి ఎంపీటీసీ, చెరుకూరి రవీందర్, సర్పంచ్ చెరుకూరి అండాలు యాదగిరి, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధి కొనసాగేందుకు... బీఆర్ఎస్‌కు మద్దతివ్వండి





జల్‌పల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్ 19) : మహేశ్వరంలో అనేక అభివృద్ధి పనులు చేసాం. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తాం. ప్రజల కోసం పనిచేసే మీ నాయకురాలిని ఆశీర్వదించి గెలిపించండి. అని మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం నాడు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి, రంగనాయకుల కాలనీలో రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలకు ప్రజల నుంచి అపూర్వ స్పందన వచింది. స్వచ్ఛందంగా తరలివచ్చినప్రజలు సబితమ్మకు మంగళ హారతులతో ఆహ్వానించారు. మహిళలు, యువత కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధి ప్రదాతను గెలిపించుకుంటామని నినదించారు. తన పట్ల నమ్మకంతో మద్దతు తెలుపుతున్న వారి నమ్మకాన్ని మరింత బాధ్యతగా తీసుకొని ముందుకెళ్తానని సబితమ్మ హామీ ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధికి పాటుపడుతున్న బీఆర్ఎస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో పట్టం కట్టి... అభివృద్ధిని కొనసాగించుకుందామని ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలనుఉద్దేశించి సబితా రెడ్డి మాట్లాడుతూ... నాడు వర్షాలు వస్తే ఇప్పుడు పోటీలో ఉన్న నాయకులు ట్రాక్టర్లలో తిరిగితే, మోకాల్లోతు నీళ్లలో నేను తిరిగానని, కరోనాలో కనిపించని నేతలు, కష్టాల్లో కనబడని నేతలు, నేడు మీ ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. కర్ణాటకలో చేల్లని హామీలు తెలంగాణలో చెల్లుతాయా.? అని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. ఒక పార్టీ తరపున పోటీ చేస్తున్న నాయకునికి తాండూరులో సీటు అడిగితే మహేశ్వరంలో ఇచ్చారని ఇష్టం లేకున్నా పోటీ చేస్తున్నట్లు చెబుతున్నారని, రేపు ఎన్నికలయ్యాక వీళ్ళు కనిపిస్తారా.? అని ప్రశ్నించారు. కాలనీల సంక్షేమానికి కృషి చేశానని, మల్లోసారి అందరి ఆశీర్వాదాలు కావాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.400 కే గ్యాస్ అందిస్తారని అన్నారు. రూ.2 వేలు ఉన్న ఆసరా పెన్షన్లను రూ. 5 వేలు, 4 వేలు ఉన్న వికలాంగుల పెన్షన్ రు.6 వేల వరకు పెంచబోతున్నట్లు తెలిపారు. మహిళలకు ప్రతినెల సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా మూడు వేలు అందిస్తామని రైతు బీమా లాగా 93 లక్షల ఎల్లా రేషన్ కార్డుదారులకు భీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్, మీర్పేట్, తుక్కుగూడ, జల్‌పల్లి జంట కార్పొరేషన్లు,జంట మున్సిపాలిటీలలో 832 కోట్ల రూపాయల భారీ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. నాలాల అభివృద్ధికి 110 కోట్లతో మహేశ్వరం నియోజకవర్గంలో పనులు జరుగుతున్నాయన్నారు. తాగునీటి సమస్య లేకుండా చేయటానికి 280 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా పనులు చేపడుతున్నట్లు నూతన పైప్ లైన్లు, ట్యాంకులు, రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో బడంగ్‌పేట్, మీర్పేట్, జల్‌పల్లి, తుక్కుగూడలో పరిధిలో 11 చెరువులలో 40 కోట్ల రూపాయలతో అభివృద్ధి సుందరీకరణ పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు నిమ్మల నరేందర్ గౌడ్, కార్పొరేటర్లు చుక్క శివకుమార్, యాతం పవన్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేవెళ్ల గడ్డ.. బీఆర్ఎస్ అడ్డా

- ఎవ్వరెన్ని మాయలు చేసినా ఓటమి తప్పదు బిడ్డా
- రాసిపెట్టుకోండీ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- చేవెళ్లలో విజయం సాధించేది కాలె యాదన్ననే
- ఎన్నికల ప్రచారంలో జడ్పీటీసీ మాలతీ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ శివప్రసాద్ దీమా



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 19) : తెలంగాణలో మళ్లొక్కసారి అధికారంలోకి రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని చేవెళ్ల జడ్పీటీసీ మాలతీ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ అన్నారు. అప్పుడైనా... ఇప్పుడైనా ఎప్పుడైనా చేవెళ్ల గడ్డ టీఆర్ఎస్ అడ్డా అన్న నేతలు ఎమ్మెల్యే కాలె యాదయ్య హ్యాట్రిక్ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యకు మద్దతుగా ఆదివారం మండల పరిధిలోని ఊరెళ్ల, మొండివాగు, దేవుని ఎర్రవల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన నేతలు... ఎవ్వరెన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని, కారు గుర్తుకు ఓటేసి కాలె యాదయ్యను మళ్లొక్కసారి గెలిపించాలనే ఓటర్లు ఎప్పుడో నిర్ణయించుకున్నారని అన్నారు. కేవలం సుస్థిర పాలన, కనీవినీ ఎరుని సంక్షేమ పథకాలు, అట్టడుగు వర్గాల అభ్యున్నతి, పల్లె, పట్టణం ఆఖరి అంచులవరకు చేరే అభివృద్ధి కేవలం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని వారు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ఊరురా, గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య గెలుపును ఎవ్వరూ అపలేరని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్‌చైర్మెన్ మిట్ట రంగారెడ్డి, బ్యాగరి నర్సింలు, సర్పంచులు వెంకటేషం గుప్తా, మోహన్‌రెడ్డి, శివారెడ్డి, మాజీ సర్పంచులు జంగారెడ్డి, నాయకులు కుంచం కుమార్, మాసన్నగారి మాణిక్యరెడ్డి, రమణారెడ్డి, కృష్ణారెడ్డి,సాయినాథ్, నాగార్జున్‌రెడ్డి, నత్తి కృష్ణారెడ్డి, నరేందర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి,శంకరయ్య, అబ్దుల్ ఘని, గుడుపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్లు వెంకటేష్‌ముదిరాజ్, పయాజ్, మహేష్,కృష్ణ తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నేతలు

**మొదటిపేజీ తరువాయి...** అలీం, ఖాజా, యూసఫ్, మహమ్మద్ సాదక్, హైమద్, షైబాజ్, అర్బాన్, హుసేన్, అబ్దుల్లా, సల్మాన్, చాకలి సాయి కుమార్, కోడూరు శ్రీనివాస్, కత్తుల పాండు, బుడుగు నర్సింహా, సయ్యద్ సాజిద్, పెరిక సుధీర్, తదితరులు వున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి తాజా మాజీ ఎమ్మేల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణలో సీఎం కేసీఆర్ ఆద్వర్యంలో అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నేతలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఈ సారికూడ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్‌లో బీఆర్ఎస్‌కు తప్ప మరోపార్టీకి మనుగడ లేదని, ఇప్పటికే వరుసగా మూడుసార్లు విజయాన్ని అందించి మీకందరికీ సేవచేసే భాగ్యం కల్పించిన ప్రజలంతా మరోసారి నిండైన మనస్సుతో ఆశీర్వదించాలని ప్రకాశ్‌గౌడ్ ఓటర్లను విజప్తి చేశారు. కార్యకర్తల నిరంతర కృషి, ప్రజల ఆశీర్వాదంతో మరోసారి భారీ మెజార్టీతో బీఆర్ఎస్ విజయం సాధించబోతుందని ప్రకాశ్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. అతీగతీ లేని ఆరు గ్యారంటీల పేరు చెబుతూ ఒకరు, మతతత్వం పేరుతో ప్రజలను విడగొట్టే కుట్రలు చేస్తూ మరొకరు మాయమాటలు చెప్పుకుంటూ వస్తున్నారని, వారి మాటలకు, గారడి విద్యలకు మోసపోకుండా మళ్లొక్కసారి కారుకు ఓటేసి కేసీఆర్‌ను బలపర్చాలని ప్రకాశ్‌గౌడ్ అన్నారు.

# బరా..బర్ బహుజనుడు సీఎం కావాలే...

**● వికారాబాద్ గడ్డపై నీలి జెండా ఎగరాలే..మిగితా పార్టీలన్నీ పారిపోవాలే ● ఒక్కసారి బీఎస్పీ నీ గెలిపించుకోండి... దొంగల భరతం పడదాం ● వికారాబాద్ రోడ్ షోలో బీఎస్పీ నేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**


రోడ్డు షోలో మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్

వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్ (నవంబర్ 19)ః బరా..బర్ బహుజనుడు సీఎం కావాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలో బీఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతి కుమార్ ఆద్వర్యంలో రోడ్డు షో నిర్వహించారు. ఈ సభలో ప్రవీణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ... వికారాబాద్ గడ్డపై ఎందరినో గెలిపించారు.కానీ వికారాబాద్ అభివృద్ధి ఎందుకు నోచుకోలేదో ప్రజలు ఆలోచించాలి అన్నారు. రాష్ట్రంలో అట్టడుగు స్థాయికి చేరడానికి స్థానిక పాలకుల చేత కానీ తనం కాదా..? నిజంగా ఈ ప్రాంతం మీద వారికి చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధి చేసేవారు కదా. ఇక పోతే పదేండ్లు పాలించిన కేసీఆర్ సర్కార్ ఉద్యోగులు, పోలీసులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉంది. మీ రాజ్యంలో జీతాలు రాక హోంగార్డులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నవంబరు 30వ తేదీన కాంగ్రెస్, బీఆర్ఎస్ బీజేపీ పార్టీల గువ్వగుయ్యమనే విధంగా బీఎస్పీకి ఓట్లు వేయాలి. బీర్లు క్వార్టర్లు మా పేదలకు డబ్బులు పదవులు మీకా.. ..? అని ప్రశ్నించారు. మీరు ఓట్లేసి గెలిపిస్తే వాళ్ళు కోటీశ్వరులు ఎలా అవుతున్నారు.కోళ్ల పరిశ్రమలు వాళ్ళకే వస్తున్నాయి.కానీ పేదవాళ్లకు ఎందుకు రావడం లేదు అన్న విషయం ప్రజలు ఆలోచించాలన్నారు. అన్ని కులాలకు ఎమ్మెల్యే సీట్లు ఇచ్చిన పార్టీ బీఎస్పీ మాత్రమే నన్నారు. బీఎస్పీ పార్టీ అధికారంలోకి ఓస్తే ఐదు లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తాం అని బరోసా ఇచ్చారు. బీఆర్ఎస్,కాంగ్రెస్ నాయకులను నమ్మకండి.మీ చేత ఓట్లు వేయించుకొని గెలిచాక వాళ్లకు నచ్చిన పార్టీలో చేరి కోట్లు దండుకుంటారు అని ఆరోపించారు. కేసీఆర్ ఈ ఎన్నికల్లో గద్దె దించాలి. చిరు ఉద్యోగులు, కార్మికులు,కూలీలు ఇచ్చిన విరాళాలతో హెలికాప్టర్‌తో వస్తున్నాను అని సగర్వంగా చెప్పారు. రేపటి రోజున బహుజనులే హెలిక్యాప్టర్లకు ఓనర్లు అవుతారు" అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.వికారాబాద్ లో క్రాంతి కుమార్ ఎదుగుతున్న దని తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపారు.ఇలాంటి కుట్రలు పన్నే బిఆర్ఎస్ దొంగనా కొడుకులకు ఈ ఎన్నికల్లో మీ ఓటుతో బుద్ధి చెప్పండి.ఈ సారి ఎన్నిక మన తలరాతలు మార్చే ఎన్నిక.ఈ ఎన్నిక కొండ చిలువలకు చలి చీమలకు మధ్య జరిగే ఎన్నిక.కావున ఈ ఎన్నికల్లో చలి చీమలు గెలువాలి. గెలువాలంటే 90 శాతమున్న బహుజనులు వన్ సైడ్ ఏనుగు గుర్తుపై ఓటేసి బీఎస్పీ అభ్యర్తులను గెలిపించాలి అని కోరారు.



# ప్రతి ఊర్లో కాంగ్రెస్ జెండా.. కార్యకర్తల చేరికలు...

**● ప్రజలందరూ కాంగ్రెస్ వైపే**
**● సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్**



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 19)ః ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు కార్యకర్తలు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని. ఆదివారం మూడుచింతలపల్లి మండలం కొల్తూరు గ్రామంలో నక్క ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా చేరిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ కండువా కప్పి వారికి ఘన స్వాగతం పలికారు. ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు తెలంగాణ ప్రభుత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా అభివృద్ధి అనేది లేకుండా చేసిండు. నాయకులు, ప్రజల మీద బలవంత ఒత్తిడీలు, ప్రజలకు మాయమాటలు చెప్పి భూములు దోచుకోవడమే అదొక పనిల చేసుకుంటూ పోయాడని అన్నారు. ప్రజలకు మల్లారెడ్డి మంత్రిగా ఉండి ప్రజలకు ఏం చేసింది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్తూరు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు యాదగిరి, నరసింహ, పవన్, నాయకులు, పాల్గొన్నారు.



# తాండూరులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయం

**★ తనదైన శైలిలో ప్రచారం కొనసాగిస్తున్న న్యాయవాది నల్ల ఎల్లా రెడ్డి**


ఇంటింటికి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

పెద్దముల్, మేజర్ న్యూస్ (నవంబర్ 19)ః కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి గెలువడం ఖాయం అని పెద్యేముల్ నల్ల ఎల్లా రెడ్డి అన్నారు. పెద్యేముల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ,అదే విధంగా బిఆర్ఎస్ పార్టీ ఇన్ని రోజులు ప్రజలకు చేస్తున్న మోసం గురించి వివరంగా చెప్పి ఓటర్లను చైతన్య వంతులను చేస్తున్నాడు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలు అడిగిన ప్రశ్నలకు ఓపికతో సమాధానం చెపుతూ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో మైనారిటీ సెల్ అధ్యక్షుడు రియాజ్, పెద్యేముల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, మీనాజ్, పెంటప్ప, ముజీబ్, తదితరులున్నారు.



# ప్రచారంలో స్పీడు పెంచిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డి వై నర్సింహులు


ఇంటింటికి ప్రచారం చేస్తున్న నాయకులు

పెద్దేముల్, మేజర్ న్యూస్(నవంబర్ 19)ః పెద్దేముల్ గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీకి మెజార్టీ తెచ్చే దిశగా అడుగులు వేస్తున్న పెద్యేముల్ మండల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ డివై నర్సింహులు అన్నారు.ఆదివారం గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ, బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ, మళ్ళీ అధికారంలోకి వచ్చాక అమలు చేయబోయే పథకాలను వివరించి, ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డినీ భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కిషన్ రావు, పెద్యేముల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు డి వై ప్రసాద్,మమిల్ల వెంకటయ్య తదితులున్నారు.

# తాండూరులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డికి మద్దతుగా జనసమితి పార్టీ ప్రచారం

**● ఎమ్మెల్యే రోహిత్ రెడ్డినీ ఓడిస్తాం**
**● జనసమితి పార్టీ నేత సోమ శేఖర్ వెల్లడి**


ప్రచారం చేస్తున్న జనసమితి పార్టీ నేతలు.

తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 19)ః
తాండూరులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డికి మద్దతుగా తెలంగాణ జనసమితి పార్టీ నేతలు తమ ప్రచారాన్ని జోరుహోరుగా సాగిస్తున్నారు. ఇందులో భాగంగానే ఆదివారం నాడు తాండూరు టౌన్‌లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి 34వ వార్డులోని ఘనపూర్ వార్డు, పసారి వార్డుల్లో ప్రచారాన్ని చేశారు.బిఅర్ఎస్ పార్టీ పాలనలో అవినీతి, అక్రమాలు పెచ్చు పెరిగిపోయాయని అందుకుగాను కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు జనాసమితి పార్టీ నేత స్థానిక కౌన్సిలర్ ఇన సోమశేఖర్ చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పనిచేసిన ఉద్యమకారులకు తీరని మోసం చేశారు అని ఆయన అన్నారు.స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఎన్నో హామీలు ఇచ్చి నెరవేర్చ లేదు అని అన్నారు. అవినీతిలో రాటు తేలిన ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని ఓడించాలని ప్రజలు కోరుకుంటున్నారు అని ఆయన అన్నారు.ప్రజల ఆదరణ కలిగి ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డిని గెలిపిస్తం అని అన్నారు.తాండూరు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మనోహర్ రెడ్డికి ఓటు వేసి మద్దతుగా ఉండాలని సోమశేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసమితీ పార్టీ నాయకులు సందీప్, గౌరి, జగదీశ్వర్, వెంకటేష్, ఆదిత్య,తదితరులు పాల్గొన్నారు.

# ఓలెక్స్‌తో జరిగిన మోసం..

ముషీరాబాద్, మేజర్‌న్యూస్ ః స్టార్ ఫర్నీచర్ ఆదర్శనగర్ కెచెందిన ముఖేశ్ కుమార్ (సెల్ నెంబర్- 7063 471341) ఓలెక్స్ లో ఓ యువకుడిని మోసం చేసాడు. సికిం ద్రాబాద్‌కు చెంది ఓ యువ కుడు ఓలెక్స్‌లో తమ పాత ఫ్రిజ్‌ను అమ్మేందుకు పోస్ట్ పెట్టాడు. స్టార్ ఫర్నీచర్ ముఖేశ్‌కుమార్ పోస్ట్‌పెట్టిన యువకుడికి 7063471341 నెంబర్ నుండి హిందీలో మాట్లాడుతూ ఫోన్ చేసి తాను కొంటానని తెలిపాడు.స్వైపింగ్ మిషన్ ఉందని, మనీ పే చేస్తే స్వైపింగ్ మిషన్‌నుండి డబుల్ మనీ పంపుతానని నమ్మబలికాడు.యువకుడిని మొదట రూ.5 పంపమన్నాడు. యువకుడు పంపగా రూ.10 రిటర్న్ పంపాడు. రూ.2800 పంపితే రిటర్న్ స్వైపింగ్ మిషన్ నుండి రెట్టింపు (డబుల్)డబ్బులు పంపుతానని ఆ వంచకుడు నమ్మబలికాడు.నిజమేనని నమ్మిన యువకుడు డబ్బులు పంపాడు. పెద్ద ఎమౌంట్ కదా మరోసారి డబ్బులు పంపమని ముఖేశ్‌కోరాడు.

# అభివృద్ధే నా మంత్రం - సేవా నా మార్గం

**-రాజేంద్రనగర్ బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి - కోకాపేట్, నార్సింగి, గండిపేట్‌లలో విస్తృత ప్రచారం**

**- అపార్టుమెంట్ వాసులతో ఫ్యామిలీ మీటింగ్స్ - వి సపోర్ట్ యూ అంటూ తోకలకు ఫుల్ సపోర్ట్ తెలిపిన అపార్టుమెంట్‌వాసులు**

**- బీజేపీ అభ్యర్థికి వెన్నుదన్నుగా ఉంటామన్న సీనియర్ సిటిజెన్స్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 19) : అభివృద్ధే తన మంత్రమని, సేవే తన మార్గమని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎనిమిదేళ్ల రాజకీయ జీవితంలో ఒక్క అవినీతి మరక కూడా అంటకుండా నడుచుకున్నానని వివరించారు. ఆదివారం గండిపేట్ మండల కోకాపేట్, నార్సింగి, గండిపేట్ ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ప్రధానంగా అపార్టుమెంట్స్, సిగ్నిచర్ విల్లాస్ కేఫ్ సహా వివిధ అపార్టుమెంట్‌లకు వెళ్లి అక్కడి ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా అపార్టుమెంట్ వాసులు తమ తమ ఏరియాల్లో తాము ఎదుర్కొంటున్న సమస్యలను తోకల శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అభివృద్ధి మార్గాన్ని ఎంచుకొని సేవా తత్వంతో ముందుకెళ్తున్న తోకల శ్రీనివాస్‌రెడ్డికే తాము మద్దతుగా ఉంటామని హామీ ఇచ్చారు. అపార్టుమెంట్‌వాసుల ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నార్సింగి కార్పొరేటర్ ఆదిత్యరెడ్డి, నార్సింగి మండల అధ్యక్షుడు భిక్షపతి, మాజీ మండలాధ్యక్షులు నాగేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శివరాజ్, బీజేపీ నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కు నూకలు చెల్లిపోయాయి

**-కాంగ్రెస్ ఈ దేశానికి పట్టిన ఏలినాటి శని -బీఆర్ఎస్ అభివృద్ధి నేతి బీరకాయలో నేతి లాంటిదే. నోముల దయానంద్**



అబ్దుల్లాపూర్ మెట్ ,మేజర్ న్యూస్( నవంబర్19): ఇబ్రహీంపట్నం నియోజకర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. అదివారం తుర్కయాంజాల్ మునిసిపాలిటీ పరిధిలోని సుందర య్యనగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, ఎస్.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్, స్వాగత్ హోటల్, కమ్మగూడ,రాగన్న గూడ, పాటిగూడ, సురజ్ నగర్ కాలనీ , యంజాల్ ,మన్నెగూడ, బ్రాహ్మణపల్లి, ఉమర్ ఖాన్ గూడ గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దయానంద్ గౌడ్ మాట్లాడుతూ ఇక్కడి భూముల్ని అమ్ముకొని సిద్దిపేట, సిరిసిల్ల ను అభివృద్ధి చేసుకుంటే మరి ఇక్కడి మా ప్రాంత ప్రజలు ఏమై పోవాలని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే కనీసం ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. తిరుమల హిల్స్ లో మంచిరెడ్డి ఇల్లు, మల్'రెడ్డి ఇల్లు కలిసే ఉంటాయని, ఇద్దరి మధ్యలో కొట్టుకునేంత వైరం ఉంటే అక్కడ కొట్టుకోకుండా ఇక్కడికొచ్చి కార్యకర్తలను రెచ్చగొడుతూ ఓట్ల కోసం డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ అభివృద్ధి నేతి బీరకాయలో నేతి లాంటిదేనని విమర్శించారు. బీఆర్ఎస్ ధనప్రవాహంతో ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలలో డజను మంది కట్టప్పలు ఉన్నారని అన్నారు. బిజెపి తోనే అభివృద్ధి సాధ్యమని, డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడాలంటే బిజెపికి ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో నాయకులు పోరెడ్డి నర్సింహా



రెడ్డి, అర్జున్ రెడ్డి, బిజెపి తుర్కయాంజాల్ మునిసిపల్ అధ్యక్షులు నర్సింహ్మా గౌడ్, పురుషోత్తం, దేవేందర్, ప్రేమ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎస్సి మోర్చా అధ్యక్షులు రమేష్, ఎస్‌టి మోర్చా అధ్యక్షులు ధరావత్ శ్రీనివాస్ నాయక్ ,రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు శ్రవణ్ కుమార్ గౌడ్, మునిసిపల్ యువమోర్చా ఓబిసి జనరల్ సెక్రటరీ అజయ్ గౌడ్, రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు తూళ్ల వసంత గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నియంత పాలనను అంతం చేద్దాం

**- బీజేపీ అభ్యర్థి అందె బాబయ్య - గ్రామాల్లో జోరుగా కొనసాగుతున్న బీజేపీ ప్రచారం**



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబర్ 19) : అమరుల త్యాగాలపై ఏర్పడ్డ తెలంగాణలో నియంత పాలన సాగుతుందని, ఆత్మగౌరవంగల తెలంగాణ ప్రజలు అహంకారాన్ని సహించరని, ఓటు అనే ఆయుధంతో బీజేపీకి పట్టం కట్టడం ఖాయమని బీజేపీ షాద్‌నగర్ అభ్యర్థి అందె బాబయ్య అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం దేవునిపల్లి గ్రామంలో నిర్వహించిన బీజేపీ ఎన్నికల ప్రచారంలో అందె బాబయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీలో చేరిన పలువురికి కండువాలు వేసి ఆహ్వానించి మాట్లాడారు. రాష్ట్రంలో సీసీరోడ్లు, వీధి దీపాలు, రైతు వేదికల నిర్మాణం, పల్లె ప్రకృతి వనాల నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ నిధులు ఉన్నాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం కేంద్ర నిధులను తప్పుదారి పట్టిస్తూ పాలన సాగిస్తుందని, కేసీఆర్ నియంత పాలనను అంతం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పదేళ్లల్లో ప్రజలకు కేసీఆర్ చేసిందేమీలేదని, కరోనా కష్టకాలంలో ప్రజలకు మోడీ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. కరోనా కాలం నుంచి నేటి వరకు బీజేపీ నిరుపేదలకు ఉచితంగా రేషన్ బియ్యం అందజేస్తుందన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. దళితబంధు, దళితులకు మూడెకరాల భూమి, గృహలక్ష్మి, డబుల్ బెడ్‌రూంలు, ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు భర్తీ చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని, ఆయా రంగాల్లో విఫలమైన కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించుదామన్నారు. దేశంలో సుస్థిరమైన పాలనను అందజేస్తున్న బీజేపీకి ప్రజలు పట్టం కట్టాలన్నారు. 40ఏళ్ల తన సుధీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎలాంటి మచ్చలేకుండా మెలిగాలనని, ప్రజలు ఆదరించి గెలిపిస్తే స్వచ్ఛమైన మనస్సుతో సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం తాలూకా అధ్యక్షులు అంచ రాములు, కుడుముల బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# సబితమ్మను గెలిపించాలని ప్రచారం



కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 19): మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని రాష్ట్ర బంజార సేన నాయకులు,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆదివారం మండల సార్లరావులపల్లి గ్రామంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి సబితమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరినట్లు వారు వివరించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీరామ్, మాజీ సర్పంచ్ గోవర్ధన్ నాయక్, సీనియర్ నాయకులు బాలు నాయక్ ,వార్డు సభ్యులు శ్రీనివాస్ నాయక్, సామ్య నాయక్, మోహన్ లాల్ నాయక్, శ్రీనివాస్ నాయక్, గోపాల్ నాయక్, రాజేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తోనే సాధ్యం

**-భారాసకు ఓటేస్తే.. మరింత అభివృద్ధి - సంక్షేమ పథకాలతో గెలుపుపోరెడ్డి ధర్మా రెడ్డి,పలుగుచెరువు మహేష్**



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 19):రాజేంద్రనగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే భారాసతోనే సాధ్యమని రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పోరెడ్డి ధర్మా రెడ్డి,పలుగుచెరువు మహేష్ అన్నారు.రాజేంద్రనగర్ టీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్,బన్సీలాల్ నగర్,ధోభీ బస్తీ,వర్మ కాలనీశ్రీ కృష్ణ సాయి,కృష్ణ కాలనీలతో పాటు పరిసర ప్రాంతాలలో ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి పథకాలను వివరిస్తూ ఆదివారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోరెడ్డి ధర్మారెడ్డి, పలుగు చెరువు మహేష్ లు మాట్లాడుతూ...రాజేంద్రనగర్ అభివృద్ధి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తోనే సాధ్యమని, నియోజకవర్గాన్ని ఆయన ఎంతో అభివృద్ధి చేశారన్నారు. నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడు ప్రకాష్ గౌడ్ అని తెలిపారు. ఏదైనా పని చేయాలనుకుంటే పట్టు విడవని విక్రమార్కుడిలా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వ్యవహరిస్తారని తెలిపారు. భాజపా నాయకులు ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. రాజేంద్రనగర్ లో కోట్లు ఉన్న ఓ వ్యక్తి రాజకీయం చేయడానికి వచ్చారని, డబ్బు ఉంటే కాదు.. ప్రజల గుండెల్లో ఉండాలి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. భాజపా అభ్యర్థి గెలిస్తే నియోజవర్గం అభివృద్ధి ఉండదన్నారు. మరోసారి భారాస సర్కారు ఏర్పడుతుందని..రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉంటుందో రాజేంద్రనగర్ లో ఆ పార్టీ ఎమ్మెల్యే ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాజేంద్రనగర్ ఇది వరకు ఎలా ఉండేది..ఇప్పుడు ఎలా ఉందో గమనించాలని కోరారు. మరింత అభివృద్ధి చేసేందుకు మరోసారి భారాసకు అవకాశం ఇవ్వాలన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే భారాస ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కృషి చేస్తున్నాడని వివరించారు. సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల పక్షాన పనిచేస్తున్న భారాసను గెలిపించాలని కోరారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ పాలనలోఅన్ని వర్గాల వారు సంతోషంగా ఉన్నారు. ఇతఎవరు ఎన్ని రకాలుగా ప్రజలను ప్రలోభాలకు గురిచేసినా భారాస ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే గెలిపిస్తాయని వారు అన్నారు. మరింత అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మళ్లీ గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల అభ్యున్నతి కోసమే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలోకార్పొరేటర్ అర్చన జయప్రకాశ్,చలసాని విష్ణు మూర్తి, యాదమ్మ యాదవ్,రాపోలు సత్తయ్య, వినాయక ప్రీతం రాజు,అనుముల జాన్ పాల్, కిరోసిన్ రాజు,పుంజాల సాయి గౌడ్,పెండ్యాల సాయి మల్లిక్, మజ్జిగ నరేష్





యాదవ్,సుమలత,సుజాత గౌడ్, జబీన్ హుస్సేన్, యశోద ,చంద్రకళ,ప్రొఫెసర్ డాక్టర్ కోరని రవిందర్,పట్నం నరేష్ ,రాజు గౌడ్,రజినీకాంత్ గౌడ్,తానేష్ గౌడ్,పచ్చ శ్రీనివాస్,బండ్ల నరేందర్,కాటి దేవేందర్,భాను ప్రసాద్,వీర్లపల్లి మహేష్ ,నవీన్,శ్రీవర్ధన్ రెడ్డి, మాధవులు,బలరాం ,రఘు,గిరి,ఉమర్, మలాకి ,మంజుల,జుబేదా,అండాలు,కలమ్మ, రాఘువేందర్,అల్లి శేఖర్,మహేందర్, విశాల్ ,మహేష్, సురేష్,కోరని శ్రవణ్ ,రంజాన్, నరేష్ ధోని,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద్‌ను మరోసారి గెలిపించండి

**ధన్నారంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే సతీమణీ డా.సబితా ఆనంద్**



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణీ సబితా.

వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్(నవంబర్19):కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఆనంద్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆనంద్ సతీమణీ డా.సబితా ఆనంద్ తెలిపారు.ఆదివారం వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ధన్నారంలో ఆమె ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ నాయకత్వాన్ని బలపరుస్తూ మొదటి క్రమసంఖ్య లో ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాల న్నారు. ఈ కార్య క్రమంలో స్థానిక కౌన్సిలర్,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## తాండూరులో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

**● ఎమ్మెల్యే సతీమణీ ఆర్తిరెడ్డి ● తాండూరు పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆర్తిరెడ్డి**



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణీ ఆర్తిరెడ్డి.

తాండూరు,మేజర్‌న్యూస్(నవంబర్19):ప్రజల ఆశీర్వాదంతో తాండూరులో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి అన్నారు. తాండూరు మున్సిపల్ పరిధిలోని 6 మరియు 22 వ వార్డులో ఆమె ఇంటి ఇంటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఅర్ఎస్ మానిఫెస్టో వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు మళ్ళీ అందాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. తాండూరు ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మరోసారి భారీ మెజారిటీతో గెలవబోతున్నారని అన్నారు.

**కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్‌ను**

## భారీ మెజారిటీతో గెలిపించుకుందాం...



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు.

వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్(నవంబర్19):ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 14, 23వ వార్డు ఆలంపల్లిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికి కాంగ్రెస్ 6 గ్యారంటీల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ కుమార్ కోరారు. వికారాబాద్ పట్టణ ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టీకి, ప్రసాద్ కుమార్‌కు వస్తున్న ఆదరణ చూస్తే చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### రోహిత్ రెడ్డికి ఎదురు లేదు...

# కారు జోరు ఎవరు ఆపలేరు

**గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బి ఆర్ఎస్ పార్టీ నాయకులు**



ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేతలు.

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్19):తాండూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ అభ్యర్థి స్థానిక శాసనసభ్యులు పైలట్ రోహిత్ రెడ్డి తరపున వివిధ గ్రామాలలో అల్లాపూర్, ఓగిపూర్ మల్కాపూర్, అల్లాపూర్, రాంపూర్, రాంపూర్ తాండ, గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలి పైలట్ రోహిత్ రెడ్డిని మరోసారి గెలిపించాలి అంటూ బిఆర్ఎస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాలను, ప్రజలకు వివరిస్తూ మూడోసారి ముచ్చటగా తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారం లోకి వస్తుందని కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని పేరుకొంటూ, స్థానిక అభ్యర్థి తాండూరు ముద్దుబిడ్డ, పైలెట్ రోహిత్ రెడ్డికి మరోసారి అవకాశం కల్పించి తాండూరు అభివృద్ధికి, అవకాశం మనకు కలుగుతుందని గుర్తు చేశారు. గ్రామ గ్రామాలలో బ్రహ్మరథం పడుతున్న ప్రజలు, యువతకు రాజకీయాల్లోకి తీసుకు రావడంలో తాండూరులో పైలట్ రోహిత్ రెడ్డి ముఖ్య భూమిక పోషించారని పేర్కొన్నారు. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి, తాండూరులో నామినేషన్ వేసి నీ లోకల్ అంటూ ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థికి తగిన గుణపాఠం చెప్పాలని అది ప్రజలకి సాధ్యమవుతుందని గుర్తు చేశారు. గత పది సంవత్సరాల నుండి కెసిఆర్ అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలు ఇంటి ఇంటికి ఏదో ఒక రూపంలో అందుతున్నాయని తెలిపారు.రైతులకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. రైతు బీమా రైతు బంధు, 24 గంటల ఉచిత విద్యుత్తు, సీఎం కేసీఆర్ కిట్టు, ఒంటరి మహిళకు, వికలాంగులకు పింఛన్లు అందించడం జరుగుతుందని అన్నారు. షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి మహిళలకు 1,116 అందించిన ఘనత కేసిఆర్ ప్రభుత్వాన్ని అని తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాలలో బంగారు తెలంగాణ సాధనకి సీఎం కేసీఆర్ కృషి చేస్తారని చేస్తున్నారని వారిని గెలిపించాలని అందులో తాండూరు నియోజకవర్గంలో పైలట్ రోహిత్ రెడ్డిని, గెలిపిస్తే మన పిల్లల భవిష్యత్తులో, బంగారు బాటలు వేసిన వాళ్ళమైతమని అన్నారు. ఈ కార్యక్రమాలలో ప్రచారం నిర్వహించిన వివిధ గ్రామాల సర్పంచులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంపీటీసీ రవి సిందే, గని కార్మిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు పండరి, రాంపూర్ నందు రెడ్డి, విజయలక్ష్మి, మహిళలు రాంపూర్ తాండ, అల్లాపూర్ బిఅర్ఎస్ నాయకులు శామప్ప జైపాల్ రెడ్డి తిరుపతయ్య గౌడ్ శ్రీనివాస్ ప్రతాపరెడ్డి హనుమంతు బీరప్ప చిన్నప్ప వెంకటయ్య గౌడ్ భోగిపూర్ టిఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని ప్రచారం నిర్వహించారు.



# కాంగ్రెస్‌ను గెలిపించాలి.. మన తాండూరును అభివృద్ధి చేసుకోవాలి

**★మల్కాపూర్ మాజీ ఎంపీటీసీ రఘునందన్ రెడ్డి**





తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్(నవంబర్19): కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను అందిస్తుందని మల్కాపూర్ మాజీ ఎంపీటీసీ రఘునందన్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియమ్మ .. సోనియమ్మ రుణం తీర్చుకుని అవకాశాన్ని మరోసారి చేయిజార్చుకోవద్దని ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. పక్క రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, విద్యుత్, ఉచిత బియ్యం ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మాలని అ,దేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో గృహలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి,ఇందిరమ్మ ఇండ్లు ,యువవికాసం చేయుత పథకాలను తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వెంబడి అందిస్తారని తెలిపారు.బుయ్యాని మనోహర్ రెడ్డికి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు వివరిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకుంటే మన తాండూరును అభివృద్ధి చేసుకోవచ్చని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు తప్ప ఇప్పటివరకు డబుల్ బెడ్ రూమ్ కానీ ఒక గ్రామంలో సింగిల్ ఇల్లు గాని నిర్మించిన పాపను పోలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత పెళ్లిలై, కొత్తకోడళ్లకు కొత్త రేషన్ కార్డు ఇవ్వడం గానీ పాత రేషన్ కార్డులు పేర్లు విఫలమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోయిని నరసింహులు, మొగుల్లానా, గంజి రాములు, సంతోష్,పటేల్ రమేష్ ,బాబు, జిలాని, జగదీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మైబు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరిన యువత

**● పిర్జాదిగూడ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో చేరికలు ● కండువా కప్పి ఆహ్వానించిన కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేష్ యాదవ్**

మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 19): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనీ దళిత బహుజన తెలంగాణ సాధన ఉద్యమకారులు ఆదివారం పీర్జాదిగూడ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు అల్వాల దేవరాజ్, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్...పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువతను కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బాస నవీన్ కుమార్(టింకు), బి.బాలన్న, వంగూరి నవీన్ కుమార్, బాస లక్ష్మణ్(లక్కన్), అల్వాల లింగస్వామి, ఎం.డి ఉమర్,ఎం.డి షేక్, దళిత ఉద్యమా నేత సాంసంగ్ జార్జ్, రాఫా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పి.వీరయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అవినీతి,దగాకోరు మాయల గారడీ కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవడం కొరకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని, మేడ్చల్‌లో వజ్రేశ్ యాదవ్ గెలుపు కొరకు మా శక్తికి మించి కృషి చేస్తామని యువత ముక్తకంఠంతో కలిసికట్టుగా తెలిపారు.



# కలియుగ దైవాన్ని మోసం చేసిన చరిత్ర నీది...
# ప్రజల కోసం జైలుకెళ్ళిన చరిత్ర నాది...

- జాతి కోసం జైలుకెళ్లిన చరిత్ర నాది.. జాతిని మోసం చేసి పదవులు అనుభవిస్తున్న చరిత్ర నీది.... కాంగ్రెస్ అభ్యర్థి బీమ్ భరత్

-111 జీవో ఎత్తివేస్తే అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేతలెందుకు... -దమ్ముంటే హుడా పర్మిషన్ ఇవ్వండి

- కేటీఆర్‌వి సకల శాస్త్రాలు దొంగ గుణాలు.... షాబాద్ దర్శన్





మొయినాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రం వెనుకబాటు తలానికి గురైందని 2014లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అమరవీరుల త్యాగాలను చూసి చలించిన జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే ఇప్పుడు రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం నియోజకవర్గంలో కాలే యాదయ్య కుటుంబాలు పదవులు అనుభవిస్తూ ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామేన బీమ్ భరత్ అన్నారు గురువారం మండల పరిధిలోని ఎంకేపల్లి అప్పోజిగూడ చందానగర్ రెడ్డిపల్లి కుబుద్దీన్ కూడా ఎల్కగూడ చిన్న షాపూర్ అప్ప రెడ్డి గూడా గ్రామాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలుగా రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం చేవెళ్ల నియోజకవర్గం లో కాలే యాదయ కుటుంబాలు పదవులు అనుభవిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు నేను జైలుకెళ్లాలని నాకు నేరచరిత్ర ఉందని అబద్ధాలు చెబుతున్న చెప్తున్నారు అమాయక ప్రజల భూములను కాపాడేందుకు బడుగు బలహీన వర్గాల హక్కుల కొరకు పోరాడి నేను జైలు వెళ్లాను కానీ తిరుమల తిరుపతి దేవస్థానంలో అప్పటి స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కాలే యాదయ్య కు సభ్యుడిగా అవకాశం ఇస్తే కలియుగ దైవమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని మోసం చేసి టికెట్లు అమ్ముకొని దొంగల దొరికిన చరిత్ర ఆయనది అన్నారు భూ సమస్యలు పరిష్కరించమని అమాయక ప్రజలు ఆయన యొద్దకు వెళ్తే రాతప్రూట ఒప్పందాలు కురితెర్చుకొని ముడుపులు తీసుకొని ప్రజలను మోసం చేశారన్నారు పది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉండి రంగారెడ్డి జిల్లాలో ఎక్కడ ఎస్సీ రిజర్వేషన్ ఉంటే అక్కడికెళ్ళి తన కుటుంబ సభ్యులకు పదవులు కట్టబెట్టి దళిత జాతిని మోసం చేసిన దరిద్రమైన చరిత్ర ఆయనదని విమర్శించారు దళిత జాతి కోసం జైలుకెళ్ళిన చరిత్ర నాది అన్నారు దమ్ముంటే ప్రజాక్షేత్రంలోకి వచ్చి నియోజకవర్గాన్ని ఎన్ని రకాలుగా అభివృఎద్ధి చేశాడో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు షాబాద్ దర్శన్ మాట్లాడుతూ మొయినాబాద్ మండలం లో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో కు వచ్చిన కల్వకుంట్ల తారక రామారావు



111 జీవోను ఎత్తివేసానని అబద్ధాలు చెప్పడం సరైనది కాదన్నారు 11 1 జీవోను ఎత్తివేస్తే మండలంలో కూల్చివేతలు ఎందుకు జరుగుతుందని ఆయన ప్రశ్నించారు నువ్వు చెప్పే అబద్ధాలు నమ్మడానికి చేవెళ్ల నియోజకవర్గం ప్రజలు అమాయకులు కారని అన్నారు దమ్ముంటే ఒక్క ఎకరాకైనా హుడా పర్మిషన్ ఇచ్చి చూపించాలన్నారు గత పది సంవత్సరాలుగా గ్యాస్ సిలిండర్ ధరలు అమాంతంగా 1200 పెంచి ఇప్పుడు 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్తే నమ్మడానికి తెలంగాణ మహిళలు అమాయకులు కారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తమ్మలి మానయ్య పార్టీ ఉపాధ్యక్షుడు మరి రవీందర్ రెడ్డి జంగారెడ్డి కేబుల్ రాజు మాజీ సర్పంచ్ మల్లారెడ్డి ఎంపీటీసీ రామ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# యాచారంలో జోరుగా సాగుతున్న ఎన్నికల ప్రచారం

## -మంచిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి -ఓటర్లను కోరుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు



యాచారం మేజర్ న్యూస్ (నవంబర్ 19)యాచారం మండలంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ గ్రామాన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. చింతుల్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంకనీ ఈశ్వర్ మంచి రెడ్డి గెలువు కోసం గడపగడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.కొత్త పల్లి లో ఇంటింటికి జోరుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేను భారీ మెజార్టీతో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలనిసర్పంచు హాబీ బ్ ద్దు న్ కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వృఎద్ధులకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో పించను 200 రూపాయలు ఉంటే కెసిఆర్ ప్రభుత్వంలో 2వేలు కెసిఆర్ పెద్ద కొడుకుని అంటున్నారని అన్నారు

ధర్మాన గూడెంలో బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే నిధులతో ధర్మానగూడాన్ని ఎంతో అభివృఎద్ధి చేశామని తెలిపారు. రైతులు. వృఎద్ధులు. ప్రజలు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిని అభివృఎద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయాలని కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రఘుపతి. జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.





# మంచిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

## నాన్న కోసం ప్రశాంత్ రెడ్డి. మామ కోసం కోడలు మౌనిక రెడ్డి



యాచారం మేజర్ న్యూస్ (నవంబర్ 19 )ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో తుర్కయంజాల మున్సిపాలిటీలో కొహెడ గ్రామంలో మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆదివారం పార్టీ కార్యకర్తలతో గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి మంచిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు సూచించారు. అభివృఎద్ధికి పట్టం కట్టాలని ప్రజలను కోరారు.ఇబ్రహీంపట్నంలో మామ కోసం మంచిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మహిళలతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి అనేక అభివృఎద్ధి కార్యక్రమాలు చేశారని ప్రజలకు వివరించారు. వృఎద్ధులకు రెండు వేలపించిన ఘనత కెసిఆర్ ను ఒకసారి గుర్తుంచుకోవాలని ప్రజలకు వివరించారు. మహిళలకు మార్చిలో కెసిఆర్ ప్రభుత్వం 400 కి గ్యాసు అమలు చేస్తుందని హామీలు ఇచ్చారు. అందుకే ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కారు గుర్తుకే పట్టం కట్టాలని ఎన్నికల ప్రచారంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజలు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారు : బీజేపీ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 19) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ప్రజలు బీఆర్ఎస్ వైపే చూస్తున్నారని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు.ఆదివారం కార్పోరేషన్ పరిధిలోని 7 వ డివిజన్‌లో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలు బీఆర్ఎస్‌ను స్వచ్ఛందంగా కోరుకుంటున్నారని తెలిపారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరుతున్నట్లు వెల్లడించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి భారీ మెజారిటీ ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో హఫీజ్‌ఖాన్, నదీం, రాజు, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 19) ః చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుండి రావులపల్లి సర్పంచ్ కేసారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో 40మంది నాయకులు ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్శితులై వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున్న బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా యువకులు చేరిక



కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 19): మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచెన్న గారి లక్ష్మారెడ్డిని గెలుపును కాంక్షిస్తూ యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సౌడపు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కిచ్చన్న గారి కుమారుడు అనురూప రెడ్డి సమక్షంలో 150 మంది వివిధ పార్టీలకు చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు కార్యక్రమంలో సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, సోషల్ మీడియా కన్వీనర్ పిరాటి సిద్దేశ్వర్ గౌడ్, యూత్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, నవీన్, ఫయూ, శ్రీను ,నిరంజన్ ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బ్యాలెట్‌పై మొదటి క్రమ సంఖ్యలో ఉన్న

## కారు గుర్తుపై ఓటు వేయాలి

★ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. మెతుకు ఆనంద్



వికారాబాద్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్ 19)ః బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే స్వేచ్ఛాయుత వాతావరణంలో వ్యాపారాలు చేసుకోవచ్చు అని వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. మెతుకు ఆనంద్ అన్నారు. ఆదివారం వికారాబాద్ పట్టణ కేంద్రంలో షాప్ టు షాప్ వ్యాపారుల వద్దకు వెళ్లి ఎలక్షన్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గడచిన పదేళ్ల పాలనలో ప్రపంచ స్థాయిలో పెట్టుబడులకు కేంద్రంగా నిలిచిన తెలంగాణ, వ్యాపారస్తులంతా బిఆర్ఎస్ ప్రభుత్వం వెంటే ఉండి మరోసారి ఆశీర్వదించాలన్నారు. బ్యాలెట్ పై మొదటి క్రమ సంఖ్యలో ఉన్న కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. తమ వద్దకు వచ్చిన కస్టమర్లకు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని చెప్పాలని కోరారు. తమకు ఓటు వేసి మరోసారి అవకాశం ఇవ్వాలని తము గెలిచిన తరువాత మరెన్నో అభివృద్ధి చేసుకుందామన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే పైలెట్ కుమారుడు జైదేవ్ రెడ్డి జన్మదిన వేడుకలు

★ బర్త్ డే సందర్భంగా కుమారున్ని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దంపతులు



తాండూరు,మేజర్‌న్యూస్(నవంబర్19):తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి,ఆర్తిరెడ్డి దంపతుల కుమారుడు జైదేవ్ రెడ్డి 5వ జన్మదిన వేడుకలను ఆదివారం తాండూరు పట్టణంలోని వారి నివాసంలో ఘనంగా జరుపుకున్నారు. కుటుంబ సభ్యుల సమక్షంలో జైదేవ్ రెడ్డి చేత కేక్ కట్ చేయించారు. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, తల్లి ఆర్తి రెడ్డిలు జైదేవ్ రెడ్డిని ఆశీర్వదించారు. అదేవిధంగా నాన్నమ్మ జెడ్పీటీసీ ప్రమోదిని రెడ్డి, తాతయ్య విఠల్ రెడ్డిలతో పాటు కుటుంభీకులు జైదేవ్ రెడ్డిని సల్లంగా జీవించాలని దీవించారు. మరోవైపు సరిగ్గా ఐదేళ్ల కింద జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి జైదేవ్ పుట్టిన రోజు ఎన్నికల నామినేషన్ ను సమర్పించారు. తాజాగా ఈ సారి ఎన్నికల్లో జైదేవ్ రెడ్డి 5 ఏండ్ల జన్మదినం జరుపుకోవడంతో వారి ఇంట బర్త్ డే సందడి ఏర్పడింది. గత విజయానికి సాక్షిగా నిలిచిన జైదేవ్ పుట్టిన రోజు ఈ సారి కూడా విజయానికి సాక్షిగా నిలుస్తుందని పైలెట్ ఫ్యామిలి అభిలాషించింది.

## దౌల్తాబాద్‌లో బీఆర్ఎస్ ఇంటి ఇంటి ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న గ్రామస్తులు

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 19)ః మండల కేంద్రం లో దౌల్తాబాద్ సర్పంచ్ శిరీష రమేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేస్తూ ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మరో ఒక్కసారిగా కారు గుర్తుపై ఓటు వేసి బారి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శిరీష రమేష్, సాయిలు, వార్డ్ మెంబర్ భీమ్ రెడ్డి, అంజిలప్ప, వెంకటేష్, నరేందర్, మహేందర్, గోపాల్, పాల్గొన్నారు.

# కీసర మండలంలో బీఆరెస్‌కు భారీ షాక్

● కీసర మండల వైస్ ఎంపిపి సత్తిరెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మణ్ లు కాంగ్రెస్‌లో చేరిక ● మేడ్చల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం ● మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్



ఘట్కేసర్, రూరల్ మేజర్ న్యూస్ (నవంబర్ 19)ః మేడ్చల్ నియోజక వర్గంలో బీఆరెస్ కు భారీ షాక్ తగులుతోంది..దెబ్బ మీద దెబ్బ రోజుకో విధంగా పుండుమీద కారం చల్లినట్లు మంత్రి మల్లారెడ్డి కి నిద్ర పట్టకుంటా అవుతోంది.మేడ్చల్ నియోజక వర్గంలో ని మున్సిపాలిటీ లు,మున్సిపల్ కార్పోరేషన్ లు,మండలాల్లో కాంగ్రెస్ పార్టీలోకి వరుస కట్టి భారీ ఎత్తున చేరికలతో కంటి మీద కునుకులేకుండా పోతుందని నియోజక వర్గ ప్రజలు అంటున్నారు.వివరాల్లోకి వెళితే ఆదివారం కీసర మండల ప్రజా పరిషత్తు వైస్ ఎంపిపి జలాలుపురం సత్తి రెడ్డి,మండల కేంద్రంలోని కీసర గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ తటాకం లక్ష్మణ్ శర్మ,మాజీ ఉప సర్పంచ్ కందాడి బాలమణి ప్రభాకర్ రెడ్డి, బీఆరెస్ మండల పార్టీ మహిళ అధ్యక్షు రాలు రామారం అరుంధతి,మాజీ వార్డ్ సభ్యులు బీఆరెస్ సీనియర్ నాయకుడు రాగుల బాల్ నర్సింహ,ముద్దం శివులు,శ్రీనివాస్ యాదవ్ లు పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి,మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ల సమక్షంలో సుమారు వంద మంది తో కలిసి ప్రతాప సింగారం లోని మాజీ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫిస్ లో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగామాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి,తోటకూర వజ్రేష్ యాదవ్ లు మాట్లాడుతూ... మేడ్చల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం కల్పించబడుతుందని చెప్పారు. ఆడపిల్ల పెళ్లి ఖర్చుల కోసం రూ. 1



లక్ష తో పాటుగా తులం బంగారం ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. మేడ్చల్ నియోజక వర్గం లో మంత్రి చామకూర మల్లారెడ్డి తన కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు.మేడ్చల్ నియోజకవర్గాన్ని పూర్తిగా దోచుకొని సొమ్ము చేసుకున్నాడని తీవ్రస్థాయిలో వారు విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీల ను బీఆర్ఎస్ పార్టీ సిగ్గు లేకుండా కాపీ కొట్టిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలను అమలు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అన్ని వర్గాలకు సముచిత న్యాయం కలిగించే విధంగా ఉందని వివరించారు. అదేవిధంగా అధికారంలోకి రాగానే రైతులకు రూ. రెండు లక్షల రుణ మాఫీ చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను అమలు చేసి రాష్ట్ర అభివృద్ధికి పాటుప డడం జరుగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అవినీతికి ముఖ్యమంత్రి కేసీఆర్ కారణమైతే,మేడ్చల్ నియోజక వర్గంలో మంత్రి మల్లారెడ్డి ప్రవర్తనే కారణమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇంటింటికి 500 రూపాయలకే గ్యాస్, నిరుద్యోగులకు జాబ్ నోటిఫికేషన్లు వేసి తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తాండూరులో ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం కృషి

● మునుముందు మరింత అభివృద్ధి చేస్తా ● ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పైలెట్ వెల్లడి



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 19)ః తాండూరు నియోజకవర్గంలోని ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం ఎంతగానో చేశానని,మునుముందు కూడా మరింత కృషి చేసి వారి అభివృద్ధి కోసం తోడుగా ఉంటానని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం నాడు ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో ముదిరాజ్‌ల పట్టు-బలం చాలా ఉన్నదని ఆయన అన్నారు.వారు తలుచుకుంటే ఎమ్మెల్యే లు,మంత్రులు అవుతారని పేర్కొన్నారు.తాండూరు స్థానాన్ని ముదిరాజ్‌కు చెందిన రమేష్ మహరాజ్‌కు టిక్కెట్టు ఇవ్వకుండా,ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తికి ఇచ్చారని,ఈ టిక్కెట్టును రేవంత్ రెడ్డి అమ్ముకున్నాడని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరులో ముదిరాజ్‌లు అత్యధిక సంఖ్యలో ఉన్నారని,బీఆర్ఎస్ పార్టీకి మద్దత్తు తెలపడానికి ఇక్కడ నిర్వహించిన సభకు వేలాది సంఖ్యలో రావడం అభినందనీయమని ఆయన అన్నారు. ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం వివిధ పథకాల కింద అవికా నిధులు రాబడతానని ఆయన అన్నారు. బీసీ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ కోసం రెండు ఎకరాల స్థలం కేటాయించి,రెండు కోట్ల రూపాయల నిధులు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. అలాగే పదిహేడు చేపల చెరువులను ముదిరాజ్ లకు అందజేయడం జరిగిందని,రాబోయే రోజుల్లో మరో నాలపై చేపల చెరువులను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. ముదిరాజ్‌ల కోసం ప్రభుత్వం,చేపల చెరువుల కోసం పెద్ద మొత్తంలో నిధులు ఇచ్చిందని ఆయన అన్నారు. తాండూరు ప్రాంతం అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే మాయ మాటలను నమ్మవద్దని వారిని తరిమికొట్టాలి ఎమ్మెల్యే పేర్కొన్నారు.తనకు మరోసారి ఓటు వేసి గెలిపించుకొని అభివృద్ధిని సాధించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నేతలు: రాజ్ కుమార్,అరుణ్ కుమార్,ఆకుల రాములు, ఉమాశంకర్, అనురాధ,పరిమిళ, లాలు ముదిరాజ్, మొగులయ్య,తదితరులు పాల్గొన్నారు.



## హస్తం వైపు మొగ్గు చూపుతున్న రాకొండ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు



దోమ,మేజర్ న్యూస్ (నవంబర్ 19)ః పరిగి నియోజకవర్గం అభివృద్ధి చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డిని గెలిపించుకుందామని దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లక్ష్మయ్య అన్నారు. వికారాబాద్ జిల్లా,దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులుబండి నరసింహులు, బండి శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు, బండి వెంకటయ్య, బండి నరసింహులు, బండి శ్రీనివాస్,బండి నరసింహులు, బండి రమేష్, బండి వెంకటయ్య, బండి జంగయ్య, బండి అమృతయ్య, బండి అశోక్, బండి అరుణ్, బండి వెంకటయ్య, బండి నరసింహులు, బండి రామయ్య,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మరో హైటెక్ సిటీగా తుక్కుగూడ

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి



మహేశ్వరం,మేజర్ న్యూస్ (నవంబరు 19):.రానున్న కాలంలో తుక్కుగూడ ప్రాంతం మరో హైటెక్ సిటీగా మారబోతుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి అన్నారు.ఆదివారం తుక్కుగూడ మున్సిపాలిటీ దేవేంద్ర నగర్ కాలనీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికలు రాగానే పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలు పెంచకుండా,ఫలితాలు రాగానే తిరిగిపెంచుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే బీజేపీ ప్రభుత్వం 1200 రూపాయలకు పెంచిన గ్యాస్ ధరను 800 రూపాయలు తెలంగాణ ప్రభుత్వం భరించి 400 కే గ్యాస్ సీలిండర్ అందిస్తారని అన్నారు.2 వేలు ఉన్న ఆసరా పెన్షన్లు 5 వేలు,4 వేలు ఉన్న వికలాంగుల పెన్షన్ 6 వేల వరకు పెంచబోతున్నట్లు తెలిపారు.మహిళలకు ప్రతి నెల సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా 3 వేలు అందిస్తామని,రైతు భీమా లాగా 93 లక్షల తెల్ల రేషన్ కార్డు దారులకు భీమా సౌకర్యం కలిస్తామన్నారు.రానున్న కాలంలో శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు 6600 కోట్లతో మెట్రో నిర్మాణం చేపడతామన్నారు. నియోజకవర్గములో మెడికల్ కళాశాలకు కూడా శంకుస్థాపన చేసినట్లు వచ్చే విద్యా సంవత్సరం నుండి అందుబాటులోకి వస్తుందన్నారు. రంగారెడ్డి జిల్లా నేడు ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సాధించింది అంటే,జిల్లాలో 100 కోట్లకు ఎకరా భూమి ధర పలుకుతుంది అంటే,పరిశ్రమల స్వర్గ ధామంగా మారింది అంటే అందులో ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి ఎంతో ఉందన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ అన్నపూర్ణగా మారిందన్నారు.మహేశ్వరం నియోజకవర్గములో వేల కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేసి అన్ని రంగాల అభివృద్ధికి బాటలు వేసినట్లు తెలిపారు.కందుకూరు మండలంలో మెడికల్ కళాశాల,450 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఇప్పటికే 52 కంపెనీలు రాగా,ఫ్యాక్స్ కాన్ ఏర్పాటుతో లక్ష మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు.ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. బిఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలను విస్తృతంగా ప్రజల్లో తీసుకెళ్లాలని సబితమ్మ విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు జె లక్ష్మయ్య యాదవ్, యూత్ అధ్యక్షులు సామేల్ రాజ్, కౌన్సిలర్లు బాదావత్ రవినాయక్, రెడ్డిగళ్ల సుమన్, సప్పిడి లావణ్య రాజు, తేజస్విణి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# రూ.50.96 కోట్లకుపైగా నగదు స్వాధీనం

- జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా రూ.40 కోట్లకు పైగా నగదు తిరిగి అప్పగింత
- మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 19)ః రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల ప్రత్యేక నిఘా,చెక్ పోస్టులు ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరుగు తుందని ఈ సందర్భంగా ఇప్పటి వరకు అధికారులు, పోలీసులు రూ. 50, 96, 86, 905 (యాభై కోట్ల తొంభై ఆరు లక్షల, ఎనభై ఆరువేల తొమ్మిది వందల ఐదు రూపాయలు) నగదును స్వాధీనం చేసుకొని అలాగే ఆబ్కారీ (ఎక్సైజ్) శాఖ ఆధ్వర్యంలో ఒక లక్ష తొంభై వేళా నాలుగు వందల ఏడు (1,90,407) లీటర్ల మద్యం స్వాధీనం చేసుకొని 979 కేసులు నమోదు 426 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం తెలిపారు. తనిఖీల్లో స్వాధీనం చేసుకొన్న రూ. 40, 14, 75, 823 నగదు తిరిగి అప్పగింతఈ మేరకు జిల్లా గ్రీవెన్స్ కమిటీ అధికారులు అన్ని రకాల ధ్రువపత్రాలు పరిశీలించి అన్ని రకాల ఆధారాలు సరిగ్గా ఉన్న కేసులకు సంబంధించి 347 కేసులకు సంబంధించి రూ. 40, 14, 75, 823 (నలభై కోట్ల పద్నాలుగు లక్షల డెబ్బై ఐదు వేల ఎనిమిదివందల ఇరవై మూడు రూపాయలు) తిరిగి అప్పగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి అధికారులు, పోలీసులు వాహనాలు, తదితరాలు తనిఖీలు చేపట్టడం, ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి రూ.50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్ళరాదని... ఒకవేళ తీసుకువెళ్ళేట్లయితే అందుకు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని లేనట్లయితే నగదును సీజ్ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా నగదు, మద్యం తరలింపుపై నిరంతరం పోలీసులు, ఎన్నికల అధికారులు ప్రత్యేకంగా నిఘా కొనసాగుతుందని..ఈ విషయంలో పోలీసులు, ఎన్నికల అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారన్నారు. అలాగే పట్టుకొన్న నగదును అన్ని రకాల రశీదులు, తగిన సాక్ష్యాలతో తిరిగి తీసుకొనేందుకు జిల్లా జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలో జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఎఫ్?12 లో గ్రీవెన్స్ కమిటీ లో సంప్ర దించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం తెలిపారు.

# ప్రజలకు తోడుగా మేమున్నాము

- ఏసీపీ సామల వెంకట్ రెడ్డి
- ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడమే మా లక్ష్యం : మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నర్సింహా రెడ్డి
- మేడ్చల్ ఎసిపి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు

మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 19)ః రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సామాన్య ప్రజల్లో భద్రత, విశ్వాసాన్ని పెంపొందించేందుకే పోలీసు సిబ్బందితో కలిసి శనివారం మేడ్చల్ పట్టణంలో మేడ్చల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సామల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నర్సింహా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏసిపి సామల వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు తోడుగా మేమున్నాము అనే భరోసా ఇచ్చే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. రానున్న శాసనసభ ఎన్నికల సందర్భంగా మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తుందన్నారు. పోలింగ్ సందర్భంగా ప్రజలు నిర్భయంగా బయటికి వెళ్లి ఓటు



వేసేలా ప్రజల్లో చైతన్యం కల్పించామన్నారు. ఇన్సిడెంట్ ఫ్రీ అండ్ ఫేర్‌గా ఎన్నికలు జరుపడమే లక్ష్యంగా సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఆదేశాల మేరకు మేడ్చల్ జోన్ పరిధిలో ఉన్న మేడ్చల్, దుండిగల్, పేట్ బషీరాబాద్, అల్వాల్, సూరారం పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆయా పోలీస్ స్టేషన్ల సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఎస్సైలు నవీన్ రెడ్డి, శంకర్ గౌడ్, నర్సింహా గౌడ్, కృష్ణయ్య, లావణ్య గౌడ్ లతో పాటు 41 మంది సిబ్బంది పాల్గొన్నారు.

# మణికొండలో ఊపందుకున్న బిజెపి ప్రచారం



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 19)ః తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని అల్కాపూర్ టౌన్‌షిప్‌లో రాజేంద్రనగర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఇంచార్జి టి. అంజన్‌కుమార్, మున్సిపల్ వైస్ ప్రసిడెంట్ నరేందర్‌రెడ్డి ఆద్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బిజెపి పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, రాష్ట్రం కూడా అభివృద్ధి చెందాలంటే ఒకసారి బిజెపికి గెలిపించాలని కొరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సి.బీరప్ప, సత్యనారాయణ, కౌన్సిలర్ శ్రీకాంత్‌స్వామి, వందన, శ్వేత, కో అప్షన్ మెంబర్ సిద్దప్ప, లక్ష్మీ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్.రాఘవ రెడ్డి, నాయకులు వేణు, నర్సింగ్‌రావు, కె.శ్రీనివాస్‌రెడ్డి, నరసయ్య, బి. శివ, ఇంద్ర, అనిత, సంగీత, జ్యోతి, సుజాత, నశ్రీన్, యాదయ్య, ఆనంద్‌రావు, రాజేశ్, వెంకటచారి, ప్రతాప్‌రెడ్డి, శంకర్‌సింగ్, దినేష్, నరేందర్‌రెడ్డి, నరసింహ, శివరాం, దిలీప్ కక్కడ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# అందెల సమక్షంలో బీజేపీలో చేరిక



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు19): మహేశ్వరం మండలంలోని కల్వకోల్ గ్రామానికి చెందిన వివిధ పార్టీ నాయకులు కర్యకర్తలు బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ కష్టపడి బీజేపీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.మోడీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లని అన్నారు.ఈ కార్యక్రమంలో కాసాని వెంకటేష్‌గౌడ్, మండల నాయకలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు పెరుగుతున్న ప్రజాదారణ

- జిన్నారంలో గడపగడపకు 6 గ్యారెంటీ పథకాలపై అవగాహన
- గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు అనన్య



కోటపల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 19)ః రోజు రోజుకి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజాదారణ పెరుగుతుందని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు అనన్య అన్నారు. ఆదివారం కోటపల్లి మండలంలోని జిన్నారం గ్రామం లో గడప గడప కు తిరుగుతూ కాంగ్రెస్ పార్టి చేపట్టిన ఆరు గ్యారంటీలను వివరిస్తున్న ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మనకు ఎలాంటి భవిష్యత్తు కావాలో నిర్ణయించుకుని నిజాయితీగా పనిచేసే నాయకున్ని ఎంచుకునేందుకు మీ ఓటే ఆయుధం అన్నారు. అమూల్యమైన మీ ఓటుతో తొమ్మిదేళ్లపాటు దుర్వినియోగం చేస్తున్న అధికార పార్టీకి గట్టి బుద్ధి చెప్పాలని సూచించారు. మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణను అప్పుల తెలంగాణ గా మార్చిన గణతే కాకుండా తాగుబోతు రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేసిఆర్ కి దక్కిందన్నారు. కాంగ్రెస్ హయాంలోని గ్రామాలు అభివృద్ధి చెందాయని, దళితులకు మూడెకరాల భూమి పేదలకు సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. మీ అమూల్యమైన ఓటును చేతి గుర్తుకి వేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవాలన్నారు. రైతు రాజ్యం అన్న కెసిఆర్ ప్రభుత్వం రైతులను అడ్డం పెట్టుకొని వేలకోట్లు దోసుకున్న చరిత్ర కెసిఆర్ ది అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుకు సబ్సిడీ ఉండేదని, టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక రైతు సబ్సిడీలు ఎత్తేసి రైతుబంధు అనే పేరుతో ఖాతాలో వేసి వైన్ షాపులకు బానిసలుగా చేసి తాగుబోతులుగా మార్చిందన్నారు. నీచమైన టిఆర్ఎస్ పార్టీకి గట్టి బుద్ధి చెప్పేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, అభిమాని పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షులు నర్సింగ్ నాయక్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ప్రసాద్ కుమార్ ఎమ్మెల్యేగా గెలవాలని

### మోత్కుపల్లి ఎల్లమ్మను వేడుకున్న కౌన్సిలర్ చందర్ నాయక్



అమ్మవారి ఆశీర్వదం తీసుకుంటున్న కౌన్సిలర్ చందర్ నాయక్.

వికారాబాద్,మేజర్‌న్యూస్ (నవంబర్19)ః ఈనెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపొం దాల ని మోత్కుపల్లి గ్రామ సమీ పంలో ఉన్న రేణుక ఎల్లమ్మ వికారాబాద్ మున్సిపల్ ఆరవ వార్డు కౌన్సిలర్ ఆర్. చందర్ ఆదివారం ప్రత్యేకపూజ నిర్వహి ంచారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు తండాలలో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దీనిలో భాగంగా శ్రీ రేణుక ఎల్లమ్మ వారి అమ్మవారిని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు. గతంలో ఎమ్మెల్యేగా, పనిచేసిన ప్రసాద్ కుమార్ ఎంతో అభివృద్ధి చేశారన్నారు.

# ప్రచారంలో జోరు అందుకున్న పరిగి స్వతంత్ర అభ్యర్థి బేరి రామచందర్ యాదవ్



పూడూరులో ప్రచారం నిర్వహిస్తున్న స్వతంత్ర అభ్యర్థి భేరి రామచందర్ యాదవ్.

పూడూరు,మేజర్‌న్యూస్(నవంబర్19)ఃపూడూరు గ్రామంలో ఆదివారం స్వతంత్ర అభ్యర్థి భేరి రామచందర్ యాదవ్ ప్రచారం నిర్వహించారు.ప్రచారం నిర్వహిం చేందుకు పూడూరుకు వెళ్లిన ఆయనకు పూడూరు ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. ప్రజలు మూకుమ్మడిగా యాపిల్ గుర్తుకి ఓటు వేసి భేరి రామచందర్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు.ఈ సందర్భంగా స్వతంత్ర భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..... ప్రజల మద్దతుతో పరిగి నియోజకవర్గం లో భారీ మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తూ యాపిల్ గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

### మంబాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి

# 200ఓట్ల మెజార్టీ తీసుకొస్తాం

**★ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.నారాయణ్ రెడ్డి**



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పెద్దెముల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 19)ః
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి గెలుపుకోసం అహర్నిషలు కృషి చేసి, గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి 200 ఓట్ల ఆధక్యం తీసుక వొస్తం అని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఎస్.నారా యణ్ రెడ్డి తెలిపారు. గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులు అవుతున్నా రు. అని, కాంగ్రెస్ పార్టీ కే మా ఓటు వేస్తామని ముందుకు వస్తున్నారని,ప్రజలు బిఆర్ఎస్ పాలనలో మోసపోయా మని, కావున అధికార మార్పు జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాంబాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మైపూ స్, ఎల్లప్ప,మైనార్టీ నాయకులు, తదితరులున్నారు.

# కరాటేతో ఆత్మస్తైర్యం, శారీరక, మానసిక ఎదుగుదల

### జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ గోవింద్ నాయక్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్, 19): కరాటే విద్యార్థుల్లో ఆత్మస్తైర్యంతో పాటు శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుందని జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ గోవింద్ నాయక్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి సంస్కృతి టౌన్‌షిప్‌లో ఆదివారం జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా మేడ్చల్ జిల్లా షాటోఖాన్ కరాటే ఆధ్వర్యంలో వంద మంది విద్యార్థులకు క్యూలెవల్, బెల్ట్‌టెస్ట్, శారీరక దారుఢ్యా పరీక్షలు నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులకు రెడ్, యెల్లో, ఆరంజ్, గ్రీన్, పరుపుల్, బ్రౌన్ బెల్డ్‌లను, సర్టిఫికేట్లను గోవింద్ నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు విద్యార్థులలో క్రమశిక్షణ లోపించి ఆత్మస్తైర్యం సన్నగిల్లుతుందని, ఇలాంటి పరిణామాలు భవిష్యత్తుకు ప్రమాదకరమని తెలిపారు. విద్యార్థులను బాల్య స్థాయి నుంచే ఆత్మవిశ్వాసం పెంపోందించే విధంగా క్రమశిక్షణ, శారీరక ఎదుగుదల అవసరమని, దీనికి కరాటేలో శిక్షణ ఇప్పించే విధంగా తల్లిదండ్రులు చొరవ చూపాలని కోరారు. జపాన్ కరాటే ఆధ్వర్యంలో అందరికి అందుబాటులో కరాటే శిక్షణ అందించడం జరుగుతుందని, ఇప్పటికే విద్యార్థుల నుంచి మంచి స్పందన వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మాస్టర్ పి.శ్రీనివాస్, అసోసియేషన్ సభ్యులు బ్లాక్ బెల్ట్ ఎస్.నాగరాజు, ఎం.సాయి, కిరణ్, అక్షయ్‌కుమార్, అజిత్, అవనీన్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తా...

**● వెంకటసాయినగర్ ఎకో ఫ్రెండ్లీ టౌన్‌షిప్ ఫేజ్-1 అధ్యక్షులు గుర్రాల పార్థివరెడ్డి ● వరుసగా మూడోసారి కాలనీ అధ్యక్షుడిగా ఎన్నికైన పార్థివరెడ్డి**



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(నవంబర్, 19): కాలనీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని వెంకటసాయినగర్ ఎకో ఫ్రెండ్లీ టౌన్‌షిప్ ఫేజ్-1 అధ్యక్షుడిగా ఎన్నికైన గుర్రాల పార్థివరెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ గ్రామం వెంకటసాయినగర్ ఎకో ఫ్రెండ్లీ టౌన్‌షిప్ ఫేజ్-1 ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం జరిగాయి. అధ్యక్షుడిగా వరుసగా మూడవసారి గుర్రాల పార్థివరెడ్డి ఎన్నిక కాగా ఆయన ప్యానల్ క్లీన్ స్వీప్ చేసింది. మొత్తం 127 ఓట్లలో 109 పోలవగా గుర్రాల పార్థివరెడ్డికి 73 ఓట్లు రాగా ప్రత్యర్థి జగదీష్‌కు 36 ఓట్లు వచ్చాయి. పార్థివరెడ్డి ప్యానల్‌లో వైస్ ప్రెసిడెంట్‌గా బైరగోని శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా నాగార్జున్‌రెడ్డి, కోశాధికారిగా వెంకటేశ్వర్లు విజయం సాధించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గంకు ఎన్నిక ధృవీకరణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గుర్రాల పార్థివరెడ్డి మాట్లాడుతూ కాలనీ అధ్యక్షుడిగా తనను మూడోసారి ఎన్నుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, కాలనీ వాసుల సహకారంతో కాలనీని మరింత అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. తనపై, తమ ప్యానల్ సభ్యులపై కాలనీ వాసుల నమ్మకాన్ని వమ్ముచేయకుండా కృషి చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు అజ్మీర్‌మాల్యా, శ్రీకాంత్‌రెడ్డి, బాల్‌నాయక్, కనకయ్య, సుధాకర్, బాబు, హరికృష్ణ, రంగపురుషోత్తం, సాగర్, చరణ్‌కుమార్, సాయి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.టి.యు జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా వెంకటేశ్వర్లు, శివాజీల ఎన్నిక

**★ మూడు డి.ఏలను వెంటనే చెల్లించాలని డిమాండ్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 19)ః ఎస్.టి.యు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కౌన్సిల్ సమావేశము కాచిగూడ లోని ఎస్.టి.యు భవన్లో ఆదివారం జరిగినది. ఇందులో, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా జి. వెంకటేశ్వర్లు, యస్.శివాజి లు ఏకగ్రీవంగా ఎన్నుకో బడ్డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోలకు ఇవ్వాల్సిన మూడు డి.ఏ లను వెంటనే విడుదల చేయాలన్నారు. అలాగే, పి.ఆర్.సి బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత76 సంవత్సరాలుగా రాష్ట్ర పాధ్యాయ సంఘం ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగించ టంమే కాకుండా ప్రభుత్వ బడుల బాగు కోసం నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు సదానంద్ గౌడ్ విచ్చేసి నూతన కెమిటికి శుభాకాంక్షలు తెలియజే శారు. జిల్లా నుంచి రాష్ట్ర కౌన్సిలర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులుగా జి.సదానందం గౌడ్, ప్రేమ్ కుమార్, శిధిష, నీరజ, రాధాజయలక్ష్మి, అరవిందరెడ్డి, దామో కె. క్రిష్ణారెడ్డి, శ్రీదేవి జిల్లా కార్యవర్గ సభ్యులుగా, ఆర్థిక కార్యధర్శిగా క్రిష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులు రఘు, రవి కుమార్, సత్యనారాయ నాంచారయ్య, మల్లేష్, మాజిద్ అలీ, క్రిష్ణగోపాల్, గోపీనాథ్, షకీల్, చినబాబు, రాజారావు, నాగేశ్వరరావు చందర్లు ఎన్నుకోబడినారు.

# మర్పల్లిగూడలో బీఆర్ఎస్‌కు షాక్



### దేరంగుల బాలరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులు, కార్యకర్తలు

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్ (నవంబర్, 19):
మండలంలోని మర్పల్లిగూడలో బీఆర్ఎస్‌కు షాక్ తగిలింది. గ్రామానికి చెందిన వడ్డెర సంఘం నాయకులు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌లో చేరారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జిల్లా కన్వీనర్ దేరంగుల బాలరాజు ఆధ్వర్యంలో దేరంగుల ముత్తయ్య, మ్యాగని శ్రీనివాస్ చొరవతో వారు ప్రతాప్‌సింగారంలో మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్‌రెడ్డి సమక్షంలో సుమారు యాబై మంది కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో మర్పల్లిగూడ వడ్డెర సంఘం అధ్యక్షులు బోదాసు గ ణేష్, బోదాసు కృష్ణ, యాదగిరి, ఉపేందర్, వరికుప్పల రాకేష్, వేముల బాబు, పల్లపు రాములు, పల్లపు శ్రీకాంత్, యాదయ్య, స్వామి తదితరులు ఉన్నారు.

# హస్తం వైపు అందరి చూపు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు 19): బిఆర్ఎస్ ప్రభుత్వం తీరు పై వ్యతిరేకత రావడంతో అందరూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు వైపు చూస్తున్నారని కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఇమ్మిడి ప్రవీణ్ పటేల్ అన్నారు. ఆదివారం మండలంలోని అమీర్‌పేట్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా యన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటిలను ప్రజలకు వివరించారు.కెసిఆర్ పదేండ్ల పాలనలో డబుల్ బెడ్ రూం, దళిత బందు, రైతు రూణమాఫీ, రైతులకు మద్దతు ధర వంటి పథకాలు ప్రజలుకు అందడంలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షులు రాజు గౌల్లూరి,గల్లాశ్రీకాంత్, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర చంద్రమోహన్,గాజుల ఆనంద్,అనిల్ సురేష్,లడ్డు,రామ్, శివ, శ్రీశైలం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇదేనా చెరువుల సుందరీకరణ

**కోట్లు దిగమింగి గుర్రపు డెక్క తీయలేని బిఆర్ఎస్ ప్రభుత్వం**

**చెరువులు కబ్జా చేసింది మంత్రి అనుచరులే**

**బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు తీవ్ర విమర్శలుచెరువుల**



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు19): చెరువుల సుందరీకరణ పేరుతో జనాన్ని, కాలనీవాసులను మభ్య పెడుతు ,చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు తెలుపలన్ని మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. ఆదివారం .జిల్లెలగూడ మంత్రాల చెరువు దుర్గంధం, గుర్రపు డెక్కతో నిండిపోవటంతో పరిశీలించారు.ఈ సందర్భంగా అందెల మమాట్లాడుతూ ...చెరువులను కబ్జా చేసిన తన అనుచరులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా సుందరీకరణ పేరుతో కోట్ల రూపాయల కాంట్రాక్టులను దోచి పెట్టారని మండిపడ్డారు.ఓట్ల కోసం సబితారెడ్డి వస్తే చెరువుల దగ్గరకు తీసుకొచ్చి ఏం అభివృద్ధి జరిగిందో... ఎంత సుందరంగా ఉన్నాయో చూపించాలని మీర్పేట్ వాసులకు విజ్ఞప్తి చేశారని,కనీసం గుర్రపు డెక్కను తొలగించలేని దుస్థితిలో మంత్రి ఉండటం మనకు సిగ్గు చేటు అని ఆవేదన వ్యక్తం చేశారు. .ఈకార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు పెంద్యాల నరసింహ, ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, జీఎస్ లు గాజుల మధు, సోమేశ్ కుమార్, నరసింహ యాదవ్, శూల ప్రభాకర్, రమేశ్ ముదిరాజ్, జే దామోదర్ రెడ్డి సహా కాలనీవాసులు పాల్గొన్నారు.

# తండ్రి గెలుపు కోసం కొడుకు ప్రచారం..





తుర్కయంజల్, మేజర్ న్యూస్(నవంబర్ 19):బీఆర్ఎస్ పాలనలోనే ఇబ్రహింపట్నం నియోజకవర్గం అన్నింటా అభివృద్ధి చెందిందని ఆ పార్టీ బి.అర్.ఎస్ రాష్ట్ర యువ నాయకులు ప్రశాంత్ రెడ్డి (బంటి)అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇబ్రహింపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యేఅభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి కి మద్దతుగా తుర్కయంజల్ మున్సిపాలిటీ లోని కొహెడ గ్రామంలో స్థానిక కౌన్సిలర్ జ్యోతి జంగయ్య తో కలసి గడప గడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బంటి మాట్లాడుతూ నియోజకవర్గం లోనిఅన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందాయని. మా నాన్న ప్రజల కోసం నిజాయితీగా కష్టపడుతు ఎల్లపుడూ అభివృద్ధి కోసం తన వ్యక్తిగత స్వార్థాన్ని పక్కనబెట్టి ప్రజల కోసం నిరంతరం ప్రజల కోసం పని చేసే వాడని తెలియ జేశారు.ఈ నెల 30 వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తు కు ఓటు వేయాలని కోరారు.

## 6 గ్యారంటీలతో అధికారంలోకి వస్తాం: మల్ రెడ్డి రంగారెడ్డి.





తుర్కయంజల్, మేజర్ న్యూస్ నవంబర్ (19): కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల తో అధికారంలోకి రానుందని ఇ బ్ర హీ ం ప ట్నం నియోజకవర్గం ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అదివారం పెద్ద అంబర్ పెట్ మున్సిపల్ పరిధిలోని కల్వంచ ,శాంతినగర్, పసుమాముల, కుంట్లూరు రాజీవ్ గృహకల్ప,తట్టి అన్నారం,ముత్యాగుడ,లో సి.పి.ఐ నాయకులతో కలసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 90 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని కుతంత్రాలు చేసినా కాంగ్రెస్ విజయాన్ని ఆపలేరన్నారు. ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి రంగారెడ్డి గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమం లో నాయకులు ,మహిళలు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో ప్రకాశ్‌గౌడ్‌కి భారీ మెజార్టీ ఖాయం రాచమల్ల సురేష్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 19) : ఈ నెల 30న జరుగబోయే తెలంగాణ అసెంబ్లీ అన్నికలో మరోసారి బీఆర్ ఎస్ పార్టీ గెలువ బోతోందని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు రాచమల్ల సురేష్ జోస్యం చెపారు. రాజేంద్రనగర్ నియోజక వర్గంలో ఎమ్యేల్యే ప్రకాశ్ గౌడ్ మరోసారి భారీ మెజార్టీతో గెలిచి రాష్ట్ర క్యాబిటెట్‌లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు ప్రజలను మభ్యపెట్టాలని ఎన్నొ కుట్రలు చేస్తున్నారు అవి రాజేంద్రనగర్ నియోజక వర్గం ప్రజలు ఎవ్వరూ నమ్మబోరన్నారు. ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ఆద్వరంలో ఎన్నొ సంక్షేమ పథకాలు, రైతుబంధు, రైతుభీమా లాంటి పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయన్నారు. పదేళు అధికారంలో వున్న పార్టీకి కొంత వ్యతిరేకత సహజమే కానీ అధి పూర్తిగా అధజకారం మర్చేంత స్థాయిలో లేదన్నారు. ఎన్ని పార్టీలు ఎన్ని ఎత్తులేసినా రాజేంద్రనగర్ నియోజక వర్గంలో ప్రకాశ్ గౌడ్ గెలుపును ఎవ్వరూ ఆపలేరన్నారు. రాజేంద్రనగర్ నియోజక వర్గం ఓటర్లు తమ ఓటును ఎవరికి వేయాలో సిద్దంగా వున్నారన్నారు. ప్రజలకు తెలియచేయునది ఎమనగా మాయమాటలకు మోసపోకండి కారు గుర్తుకే మీఓటేసి ప్రకాశన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని రాజమల్ల సురేస్ అన్నారు.

## భీమవరం రుచులు ప్రారంబించిన చైర్పర్సన్ సుష్మమహేందర్‌రెడ్డి





శంషాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 19) : శంషాబాద్ మున్సిపల్ పరిధిలో మున్సిపల్ చైర్పర్సన్ సుష్మమహేందర్‌రెడ్డి చేతుల మీదుగా బీమవరం రుచులు అనే హోటల్‌ను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు... ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన, ఆరోగ్య కరమైన ఆహారాన్ని అందిస్తు మంచి లాభసాటిగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్ గౌడ్, కౌన్సిలర్ అజయ్, బీఆర్ఎస్ నాయకులు కొనమొల శ్రీను, ప్రసాద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మల విసర్జన రహిత మున్సిపాలిటిగా తీర్చిదిద్దుదాం




తుర్కయంజాల్,మేజర్ న్యూస్( నవంబర్19):పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలసూత్రమని తుర్కయంజాల్ పురపాలక సంఘం కమిషనర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. అం తర్జాతీయ టాయ్‌లెట్స్ డేను పురస్కరించుకొనిఅదివారం తొర్రూర్ గ్రామంలోని పబ్లిక్ మరుగుదొడ్ల వద్ద అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమాజంలో అన్ని వ్యాధుల వ్యాప్తికి పరిసరాల అపరిశుభ్రతే కారణమన్నారు. బహిరంగ మలవిసర్జన రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అందరూ నడుంబిగించాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ హరీష్, జవాన్లు దాసు, సుధాకర్ , పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి పట్టం కడదాం – కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబర్ 19) : అంజన్న అడిగినదానికన్నా ఎక్కువే చేశాడని అందరు కలిసి కారు గుర్తుకు ఓటు వేసి అంజన్నను మరోమారు గెలిపించుకుందామని కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని హాజిపల్లి గ్రామంలోని సిండికేట్‌కాలనీవాసులు ఆదివారం గ్రామ సర్పంచ్ ఇసునాతి మౌనిక మచ్చేందర్ ఆద్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు వేసి ఆహ్వానించిన ఎంపీపీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని, అభివృద్ధికి పట్టం కట్టి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ప్రతిపక్షాల మోసపూరిత హామీలను నమ్మిమోసపోవద్దని, అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని అన్నారు. బీఆర్ఎస్ గెలుపుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 19) : అయ్యప్ప స్వామి మహాపాదయాత్ర గత నెల 8 వ తేదీన మంచిరేవుల నుంచి శబరిమలకు బయలుదేరి వెళ్లారు. ఈ పాదయాత్ర ఆదివారం తిరిగి నార్సింగికి చేరుకుంది. గణేష్, సాయి స్వామిల ఆధ్వర్యంలో గత నెల వెళ్లిన స్వాములు సుమారు వంద మంది నేడు నగరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా విజయవంతంగా పూర్తి చేసుకున్న స్వాములను సన్మానించారు.

# తెలంగాణ ప్రజలందరి చూపు కాంగ్రెస్ వైపు

**-డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్, బిజెపిల నాయకులు కాంగ్రెస్‌లో చేరిక**

**-పార్టీలో చేరినవారికి కాండువాలు కప్పి సాధర ఆహ్వానం పలికిన డిసిసి అధికార ప్రతినిధి**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 19): తెలంగాణ ప్రజలందరి చూపు కాంగ్రెస్ వైపే ఉందనిఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కమిటి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో ప్రజల ఆధరాభిమానాలతో కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి ఘనవిజయం సాధించడంతో పాటు తెలంగాణలో టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ కల్వకుర్తి అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్ధతుగా ఆదివారం డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని మ ఉమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్, బిజెపిల నాయకులు, కార్యకర్తలు డిసిసి అధికార ప్రతినిధి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరినవారికి ఆయన సాధరంగా కాండువాలు కప్పి స్వాగతించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోని ఎమ్మెల్యే, అధికార బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌తో పాటు పెట్రో డిజిల్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను ఏనాడు నిలదీయని బిజెపి అభ్యర్థి ఆచారిలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. బిఆర్ఎస్, బిజెపిల అసమర్ధ విధానాలను గమనించిన ఆయా పార్టీల నాయకులు,కార్యకర్తలు, పలువురు ప్రజాప్రతినిధులు నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని డిసిసి అధికారి ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రజలెవరు అధైర్య పడోద్దని, మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, అందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని ఆయన భరోసానిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే ఇండ్లు లేని నిరుపేదలకు ఆనాడే ఎన్నో ఇందిరమ్మ ఇండ్లు కట్టించామని , రైతులకు పేదలకు , యువతకు అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.రాబోయే 10 రోజులు పార్టీ శ్రేణులంతా ప్రజలతో కలిసి కట్టుగా కష్టపడితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, 5 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో కల్వకుర్తిని అన్నివిధాలుగా అభివృద్ధి చేసుకుందామని శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరిన వారిలో గండికోట కృష్ణయ్య, వరికుప్పల నాగార్జున, శేఖర్, బోసు రాఘువేందర్, మల్లేష్, వరికుప్పల జంగయ్య, రామక్రిష్ణ, శ్రీకాంత్, బాలకృష్ణ, రాఘువేందర్, శివ, జర్పతి రాములు, కాన్గుల కుమార్, కేశని శివ, కుమార్, మధారం వెంకట్ రాజు, గండికోట శ్రీకాంత్, గోగుల విఘ్నేష్, దేరంగుల శ్రీకాంత్‌తో పాటు మరో 50 మంది కార్యకర్తలు, నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యులు ఎం.డి జహంగీర్‌బాబా, కాంగ్రెస్ నాయకులు కేషని బుచ్చయ్య, వరికుప్పల రాజు, మంకీ శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు క్యామ రాజేష్,,ఎర్రోళ్ల శ్రీకాంత్, శ్రీకాంత్ రెడ్డి, గండికోట మహేందర్, మహేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20, 21 తేదిలలో ఫారం-12డి దరకాస్తుదారుల ఓటింగ్‌కు అవకాశం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 19): కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల నుండి 99మంది వృద్ధులు, దివ్యాంగులు ఫారం -12డి ద్వారా ఇంటినుండే ఓటింగ్ చేసుకునేందుకు దరకాస్తు చేసుకోవడం జరిగిందని కల్వకుర్తి అసెంబ్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, రాజస్వమండలాధికారి ఎస్. శ్రీను తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశల మేరకు ఫారం-12 డి దరకాస్తుదారులైన దివ్యాంగులు, వృద్ధులకు ఈనెల 20, 21 తేదిలలో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఓటుహక్కును వినియోగించుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, ఇందుకు ఆయా ఓటర్ల ఇంటివద్దకే పోలింగ్ అధికారులు ముందస్తు సమాచారం అందజేసి చేరుకోవడం జరుగుతుందని, ఒకవేళ అధికారులు వచ్చేరోజున ఓటరు అందుబాటులో లేకపోతే మరుసటి రోజు అనగా ఈనెల 21న అధికారుల బృందం ఓటరు ఇంటికి చేరుకుంటుందని తెలిపారు. ఫారం-12 డి ద్వారా ఓటుహక్కుకు దరకాస్తు చేసుకున్నవారు ఒకవేళ ఆయా తేదిలలో ఇంటివద్ద అందుబాటులో లేకపోతే ఈనెల 30న పోలింగ్ కేంద్రానికి వెళ్ళి ఓటుహక్కును వినియోగించుకునేందుకు వీలుండదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీను తెలిపారు. ఓటింగ్ ప్రక్రియ అంత వీడియోగ్రఫి ద్వారా రికార్డు చేయబడుతుందని, పోటీలో ఉన్న అభ్యర్థులకు కూడ ముందస్తు సమాచారం ఇవ్వడం జరుగుతుందని , అభ్యర్థి కాని, వారి ఏజెంట్ కాని ఈ ఓటింగ్ ప్రక్రియను వీక్షించడానికి ఎన్నికల సంఘం అవకాశం కల్పించడం జరిగిందని వివరించారు. ఈమేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీను ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

# కాంగ్రెస్ , భాజపా పార్టీల నుండి పెద్ద ఎత్తున యువత చేరిక



**యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు**

బాలాపూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 19); అల్మాస్గూడ పాత గ్రామం నుండి భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీ నుండి భారీగా భారత రాష్ట్ర సమితి పార్టీలో యువ నాయకుడు కార్తీక్ రెడ్డి సమక్షంలో చేరారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగు రామిరెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీ నుండి దాదాపు 200 మంది యువకులు భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన భారత రాష్ట్ర సమితి యువజన నాయకులు పటోళ్ల కార్తీక్ రెడ్డి. పార్టీలో చేరిన వారు దినేష్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, శృతిక్ రెడ్డి, శివ యాదవ్, వసంత్ గౌడ్, సాయి చరణ్ రెడ్డి, సాయి శివ రెడ్డి తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంరెడ్డి వెంకట్ రెడ్డి, తుఫాన్ రెడ్డి, చప్పిడి సంతోష్ రెడ్డి, నాగేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## బిజెపిని గెలిపించండి అభివృద్ధికి బాటలు వేయండి

**★భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలను శంకర్ రెడ్డి**



బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 19); భారతీయ జనతా పార్టీ నీ గెలిపించి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడపటానికి అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ కు ఈసారి అవకాశం ఇవ్వాలని శంకర్ రెడ్డి కోరారు. బడంగ్ పేట్ కార్పొరేషన్ లోని రఘురాం కాలనీ, మహంకాళి బస్తీలలో, భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ కు మద్దతుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. బిజెపి శ్రేణులతో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ పవనాలు వీస్తున్నాయని అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఉచితంగా బియ్యం, కరోనా వ్యాక్సిన్, రైతులకు కిసాన్ సామ్మాన్ నిధి సబ్సిడీపై ఎరువులు రేషన్ బియ్యం 29 రూపాయల సబ్సిడీ, వంటగ్యాస్ 400 రూపాయల తగ్గింపులతో సబ్కా సాత్ సబ్కా విశ్వాస్ ఆలోచనతో ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు ఎం ప్రభాకర్ రెడ్డి, ఎస్ రవికుమార్, రామిడి శేఖర్ రెడ్డి, లక్ష్మణ్, పి సుధాకర్, నరేష్, అర్జున్, సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హార్డ్ వేర్ పార్కు హటవో....తెలంగాణ బచావో...

**★నాదర్గుల్ హార్డ్వేర్ పార్క్ ఎత్తివేయాలని ధర్నా**

**★కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి**




బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 19); హార్డ్వేర్ పార్క్ వర్క్ సెంటర్లను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ పలువురు నాయకులతో కే ఎల్ ఆర్ ధర్నా. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి ఆదివారం ఉదయం తుక్కుగూడలో తన ఫామ్ హౌస్ వద్ద నాదర్గుల్ హార్డ్వేర్ పార్క్ వర్క్ సెంటర్లను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ కరపత్రాలను విడుదల చేశారు. హార్డ్వేర్ పార్క్ హటావో తెలంగాణ బచావో నినాదంతో ధర్నా లో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి పిలుపుమేరకు ఈనెల 21వ తేదీ ఉదయం నాదర్గుల్ గ్రామంలో ప్రొఫెసర్ కోదండరాం, స్థానిక రైతులు ప్లాట్ యజమానుల ముందు కిచెన్నగారి లక్ష్మారెడ్డి హామీ (ప్రామిస్) ఇవ్వబోతున్నారని నాయకులు తెలుపుతూ కావున దయచేసి బాధితులంతా ఈ సమావేశాల్లో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని కోదండరాం తో పాటు కే.లక్ష్మారెడ్డి కోరారు.

# కాంగ్రెస్ గ్యారంటీలతోనే అన్ని వర్గాల అభివృద్ధి





ఆమనగల్లు, మేజర్ న్యూస్ నవంబర్ 19కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతోనే అన్ని వర్గాల అభివృఎద్ధి సాధ్యమని కాంగ్రెస్ నాయకులు చెప్పారు. కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి కి మద్దతుగా ఆదివారం ఆమనగల్లు పట్టణం తో పాటు మండలంలోని మేడిగడ్డ తండాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ఆరు గ్యారెంటీలను వారు ప్రజలకు వివరించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిందని , పది సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కనీసం డబుల్ బెడ్ రూమ్ పథకం ప్రారంభించి ఒకటి కూడా ఇవ్వలేదని, నియోజకవర్గాన్ని అభివృఎద్ధి చేయలేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీతోనే నియోజకవర్గ అభివృఎద్ధి, అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. కల్వకుర్తిలోకాంగ్రెస్ పార్టీ గెలువు ఖాయమని, అభివృఎద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్కు ఓటు వేసి భారీ మెజార్టీతో కసిరెడ్డి నారాయణరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ పసువుల జంగయ్య మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు పట్టణ అధ్యక్షుడు మానయ్య నాయకులు విజయ్ రాథోడ్ కృఎష్ణ నాయక్ అబ్దుల్ ఖాదర్ శివలింగం అలీమ్ శ్రీకాంత్ నాజర్ ఫరీద్ మల్లయ్య శ్రీనివాసరెడ్డి రహీం మహేష్ బాబా జలాల్ మైసయ్య యాదయ్య రాజు శ్రీను శ్రీధర్ నాయక్ రవీందర్ నాయక్ సురేష్ నాయక్ మల్లేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో వీర్లపల్లి ఘన విజయం ఖాయం

★కొత్తూర్ మండల వ్యాప్తంగా ముమ్మరంగా గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం

★కాంగ్రెస్ 6 గ్యారెంటీలకు ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారు : కాంగ్రెస్ సీనియర్ నేత సిద్దార్థరెడ్డి



కొత్తూరు, మేజర్‌న్యూస్ (నవంబర్19): షాద్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించడం ఖాయమని కాంగ్రెస్ సీనియర్ నేత మామిడి సిద్ధార్థరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పాటు కొత్తూర్ మండల వ్యాప్తంగా వీర్లపల్లికి మద్దతుగా కాంగ్రెస్ శ్రేణులంతా అంకితభావంతో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తుండగా కాంగ్రెస్ 6గ్యారెంటీలు, మెనిఫెస్టోలో పొందుపర్చిన సంక్షేమ పథకాలకు ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కొత్తూర్ మండలం పెంజర్ల గ్రామంలో ఆదివారం షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ గెలుపుకై ఆ పార్టీ సీనియర్ నాయకులు మామిడి సిద్ధార్థరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని ఉమ్మడి మండలాల మాజీ జడ్‌పిటిసి మామిడి శ్యాంసుందర్‌రెడ్డి, పార్టీ నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్‌కు ఓటువేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మాజీ జడ్‌పిటిసి శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ, అభివృద్ధి పథకాల పేరుతో మరోసారి ప్రజలను మభ్యపెడుతూ బిఆర్‌ఎస్ నాయకులు ప్రజల వద్దకు వస్తున్నారని,గత ఎన్నికల సందర్భంగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రూపొందించిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలంతా ఆకర్షిస్తున్నారని మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఫార్మాసిటీ ఏర్పాటును రైతులంతా వ్యతిరేకిస్తున్నారని ఫార్మాసిటీలో రైతుల భూములు పోవద్దంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే బడుగు బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్, పేద ప్రజలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు, పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు, ఇతర మెరుగైన సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.ప్రజలందరి ఆధరాభిమానాలతో తెలంగాణలోనూ, షాద్‌నగర్ నియోజకవర్గంలోనూ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయడం ఖాయమని మాజీ జడ్‌పిటిసి శ్యాంసుందర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత సిద్ధార్థరెడ్డిలు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పూటకోపార్టీ మారితే... రేపటికేది గ్యారంటి

–రాజకీయ పార్టీలకు తలనొప్పిగా ఓటర్ల దూకుడు తీరు.. –డబ్బుకు, మద్యానికి బానిసలుగా మారి పార్టీలు మారితే నష్టమే అంటున్న విశ్లేషకులు



ఉదయం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌డ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న ముట్పూర్ నాయకులు



ఉదయం కాంగ్రెస్‌లో చేరిన వారే సాయంత్రం జడ్పి వైస్‌చైర్మన్‌నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ చేరుతున్న నాయకులు

కొందుర్గు, మేజర్ న్యూస్ ( నవంబర్ 19 ) : కొందరు ఓటర్లు, నేతలు పూటకోపార్టీ మారుతున్న తీరు రాజకీయ పార్టీలకు తలనొప్పిగా మారింది. ఉదయం ఒక పార్టీ మధ్యాహ్నానికి మరో పార్టీ రాత్రిలో మరోక పార్టీతో మంతనాలు... ఇలా ఓటర్ల తీరు చూస్తుంటే ఏ పార్టీకి ఓటు వేస్తారో తెలియని అయోమయ పరిస్థితులో రాజకీయ నేతలు తలలు పట్టుకుంటున్నారు. పార్టీలు మారే వ్యక్తుల వెంబడి రాజకీయ నేతలు పని కట్టుకుని తిరిగి తమ పార్టీలోకి ఆహ్వానించే విదంగా ప్రలోబాలకు గురిచేస్తున్నట్లు సమాచారం ఇటీవల కొందుర్గు మండలంలోని పలు గ్రామాలలో జరిగిన పరిస్థితులే ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. ఉదయం నుంచి కాంగ్రెస్ పార్టీలో ప్రచారం చేసి సాయంత్రానికి బిఆర్‌ఎస్‌లో చేరిన ఫోటోలు సోషల్ మీడియాలలో చెక్కర్లు కొడుతుంటే మరి రేపు ఏపార్టీలో చేరుతారు ఇంకేపార్టీకి ఓటు వేస్తారు అన్న అయోమయం ఈ పరిస్థితులను చూస్తే కలుగుతుంది. ఏది ఏమైనా ప్రస్తుతం రాజకీయ పరిస్థితులు ఓటర్లకంటే పార్టీలు మారిన వ్యక్తుల వెంబడే చెక్కర్లు కొడుతుందని చెప్పడంలో అతిశమోక్తి లేదు

# అవినీతి పార్టీలను తిరస్కరించండి

★ గోవా ఎమ్మెల్యే కేదార్ నాయక్ ★ కందుకూరు మండల కేంద్రంలో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే




కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 19): అవినీతి పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ లను తిరస్కరించి భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నరేంద్ర మోడీ ఈశ్వర నియోజకవర్గం బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ను బలపరిచి అభివృద్ధికి నాంది పలకాలని గోవా ఎమ్మెల్యే కేదార్ నాయక్ అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పార్టీ అధ్యక్షులు అనే గౌని అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో కందుకూర్ చౌరస్తాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని, పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎంఐఎం కనుసనల్లో నడుస్తుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యం ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి ఒక్కరూ కమలం పువ్వుకు ఓటు వేసి బిజెపి అభ్యర్థిని అందెల శ్రీరామ్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు మంద జ్యోతి పాండు, కందుకూరు మండలం ఎన్నికల ఇంచార్జ్ తేరటి లక్ష్మణ్ ముదిరాజ్, సహ ఇంచార్జ్ సాద మల్లారెడ్డి ,ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు సురసాని ఎల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు పల్లె కృష్ణ గౌడ్, బాబురావు, బేగంపేట్ ఎంపీటీసీ వరికుప్పల బాలరాజ్, గుమ్మడవెల్లి సర్పంచ్ గౌర ప్రభాకర్, ముచ్చర్ల ఎంపిటిసి బక్క మల్లేష్, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు మంద పాండు, మండల ప్రధాన కార్యదర్శులు నిమ్మ అంజిరెడ్డి, ఊటు మహేందర్, జిల్లా నాయకులు ఎగ్గిడి సత్తయ్య, ఆకుల మైలారం ఎంపీటీసీ అర్చన పద్మ పాండు, గుమ్మడి వెల్లి ఎంపీటీసీ రేఖా బాబురావు, జిల్లా నాయకులు కొంతం జంగారెడ్డి, బూర దిలీప్ గౌడ్, దేశం సత్తిరెడ్డి, సోమరాజు వెంకటేష్, ఏ కుల మల్లేష్, శ్రీధర్ రెడ్డి ,ధార కుమార్, సోమరాజు వెంకటేశ, దయాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, పెండ్యాల భాస్కర్, పవన్ కళ్యాణ్, ప్రవీణ్, అరవింద పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్



కొందుర్గు, మేజర్ న్యూస్ ( నవంబర్ 19 ) : గ్రామాల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌తోనే సాద్యం అని వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం కొందుర్గు మండల పరిధిలోని ఆగిర్యాల, కొత్త ఆగిర్యాల, వెంకిర్యాల గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో గ్రామీణ ప్రాంతంలోని నిరు పేదల జీవితాలలో వెలుగులు నింపుతాయని అన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రతి ఇంటికి వెళ్ళి ఓటర్లకు సంక్షేమ పథకాల గురించి వివరించారు. రాబోయే ఎన్నికల్లో ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చారని గుర్తచేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గోన్నారు.

# అభివృద్ధి చేసిన పార్టీని గెలిపించాలి

జడ్పిటిసి బొక్క జంగారెడ్డి



కందుకూరు,మేజర్ న్యూస్ (నవంబర్ 19): మహేశ్వరం నియోజకవర్గం లో అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని జడ్పిటిసి బొక్కజంగారెడ్డి కోరారు. ఆదివారం మండల పరిధిలోని దెబ్బడగూడ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గడపగడప ప్రచారం నిర్వహించడం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరం నియోజకవర్గంలో సబితమ్మ గెలుపు ఎప్పుడో ఖాయం అయ్యిందని కేవలం మెజారిటీ కోసమే తమ తపన అని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలే తమకు శ్రీరామరక్ష అని అన్నారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో కందుకూరు మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని, రాబోయే ఐదేళ్లలో మరింత అభివృద్ధి చేసి కందుకూరు ప్రాంతాన్ని మరింత ఉన్నత స్థితికి తీసుకెళ్తామని అన్నారు. రాబోయే రోజుల్లో కందుకూరు వరకు మెట్రో రైలు మరియు మెడికల్ కళాశాల ఏర్పాటు కాబోతున్నాయని అన్నారు. ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. నిరంతరం ప్రజా సేవ చేస్తున్న సబితమ్మను కారు గుర్తుపైన ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి యూత్ అధ్యక్షుడు కొలను విగ్నేశ్వర్ రెడ్డి సర్పంచ్ రామచంద్రారెడ్డి లక్ష్మీనరసింహారెడ్డి జంగయ్య రాఘవేందర్ దేవేందర్ గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి ఠాగూర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 19): మాడ్గుల గ్రామానికి చెందిన మాజీ వార్డుసభ్యులు వరికుప్పల సత్యనారాయణ, బిజెపికి చెందిన వరికుప్పల రామకృష్ణ, నాయకులు వరికుప్పల సురేష్‌లు ఆయా పార్టీలను వీడి ఆదివారం తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ముఖ్య అధికార ప్రతినిధి, నాగర్‌కర్నూల్ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరినట్లు ఆ పార్టీ నాయకులు మసున విష్ణునేత తెలిపారు. ఈసందర్భంగా అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు గౌని వెంకటేష్‌గౌడ్ తదితరులతో కలిసి వారు బాలాజీసింగ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరగా ఆయన వారికి కాండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారని విష్ణునేత వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, బాలాజీసింగ్ అభిమానులు పాల్గొన్నారని విష్ణునేత తెలిపారు.

# మీకు అండగా నేనున్నా-ఆశీర్వదించి గెలిపించండి

-అడుగడుగునా హారతులు -దట్టీలు కట్టి శ్రీరాములతో ముందుకు సాగిన ముస్లిం సోదరీమణులు

-యువత రామరాజ్యం కోసం పాటుపడాలి -మహేశ్వరంలో మంత్రి సబితా రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం

-మామిడిపల్లి,జల్ పల్లి,పహాడి షరీఫ్,శ్రీరామకాలనీలో దద్దరిల్లిన అందేలా రోడ్ షో







జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్19): మహేశ్వరంలో సబితా ఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం అని,మీకు అండగా నేనున్నానని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అందేలా శ్రీరాములు యాదవ్. శనివారం రాత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా బడంగ్ పేట్ కార్పొరేషన్ మామిడిపల్లి,జల్ పల్లి,పహాడీ షరీఫ్ శ్రీరామ కాలనీలో రోడ్ షో తో పాటు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కాలనీలలో అందేలా కు అడుగడుగునా మంగళ హారతులతో మహిళలు ఘన స్వాగతం పలికారు.కాలనీలోని ప్రజలు అందేలా శ్రీరాములు రాకను స్వాగతిస్తూ జెసిబిలతో పూల వర్షం కురిపించారు.అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి,ఓబిసి మోర్చా బీఎంసీ అధ్యక్షులు పెరమోని నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచి ఆదిళ్ళ కమలమ్మ,గుర్జని సురేష్ గౌడ్, కడారి మహేందర్, గుజ్జుల మహేందర్, మచ్చేందర్, వరికుప్పుల రాజుతోపాటు పలువురు బిజెపి కండువాలు కప్పుకున్నారు.ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా ముస్లిం మహిళలు నిలిచారు.అందేలా చేతికి దట్టీలు కట్టి ప్రచారంలో పాల్గొనీ,జై బిజెపి,జై శ్రీరాములన్న అంటూ నినదించారు.అనంతరం జల్ పల్లి గ్రామం,పహాడీ షరీఫ్, శ్రీరామ కాలనీలో అందేలా శ్రీరాములు రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా అందేలా శ్రీరాములు మాట్లాడుతూ.మహేశ్వరంలో సబితా ఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం అని అన్నారు.స్థానికంగా ఉన్న ప్రజలకు ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇవ్వకుండా,వేరే ప్రాంతాల వారికి ఎంఐఎం కార్యకర్తలకు కట్టబెడుతున్నారని అన్నారు.మంత్రి సబితా ఇంద్రారెడ్డి తనయుడు, అనుచరులు భూకబ్జాలు, అవినీతికి పాల్పడటం తప్ప మహేశ్వరంలో చేసిన అభివృద్ధి లేదని గుర్తు చేశారు.యువత పెద్ద ఎత్తున ఓటు బ్యాంకుగా మారి కమలం గుర్తు బిజెపికి ఓటు వేసి బిఆర్ఎస్,కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు.మహేశ్వరంలో బిఆర్ఎస్,ఎంఐఎం అరాచకాలు పోవాలంటే బిజెపి పార్టీ గెలవాలన్నారు. అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకురాలు సబితమ్మ చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మహేశ్వరంలో రామరాజ్యం రావాలని కోరారు.బిఆర్ఎస్ కు ఓటు వేస్తే కాంగ్రెస్ కు వేసినట్లే, కాంగ్రెస్ కు ఓటు వేస్తే బిఆర్ఎస్ కు వేసినట్లే అని ఈ రెండు పార్టీలు ఒకటేనని స్పష్టం చేశారు.యువత ప్రలోభాలకు గురికాకుండా ఆగం కావద్దని, మీకు అండగా నేనుంటానని అందేలా శ్రీరాములు భరోసా ఇచ్చారు.బిఆర్ఎస్,కాంగ్రెస్ నాయకుల మాయమాటలకు మోసపోవద్దని మహేశ్వరంలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మీ అందేలా శ్రీరాములుని గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు బసవ పాపయ్య గౌడ్, రంగారెడ్డి జిల్లా జిఎస్ మిద్దె సుదర్శన్ రెడ్డి వేణు గౌడ్ రంగనాథ్,అడ్వకేట్ ఎండి నయీమ్,జల్ పల్లి మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కపిల్ గౌడ్,16వ వార్డుకౌన్సిలర్ బుడుమల యాదగిరి,17వ వార్డు ప్రశాంతి శ్రీధర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా బిజెపి ఎగ్జిక్యూటివ్ మెంబర్ శాంత్ కుమార్,బిజెపి,బీజేవైఎం నాయకులు,యువ మోర్చా నాయకులు,మహిళలు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# గిరిజనులకు కాంగ్రెస్ అభయాస్తం

– మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబర్ 19) : దేశ స్వాతంత్ర్యం నుంచి నేటి వరకు గిరిజను సంక్షేమానికి కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అన్నారు. షాద్‌నగర్ మున్సిపాలిటీలోని కోల్‌బావితండాకు చెందిన గిరిజనులు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు వేసి ఆహ్వానించి మాట్లాడారు. నిరుపేదల సంక్షేమం కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమన్నారు. అణగారిన వర్గాలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం ఆరు గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసీ తీరుతామన్నారు. సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల్లో మహిళలకు పెద్ద పీఠ వేశారని, మహిళలకు ప్రతినెల రూ.2500, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా ఇంటి నిర్మాణంకోసం రూ.5లక్షలు, ఉద్యమ కారులకు ఇంటి స్థలంతోపాటు రూ.5లక్షలు, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేస్తామన్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, గిరిజనులకు 12శాతం రిజర్వేషనుల అమలు చేస్తామన్నారు. ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి వీర్లపల్లి శంకర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సేవకుడిని ఆదరించండీ

– ఇంటింటి ప్రచారంలో పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబర్ 19) : ప్రజా సేవకుడిగా సేవా కార్యక్రమాలు చేశానని, తన సేవలను గుర్తించి ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో ఆదరించి సింహం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఫరూఖ్‌నగర్ మంలడంలోని భీమారం, అయ్యవారిపల్లి, దేవునిపల్లి, కంసాన్‌పల్లి, ఉప్పరిగడ్డతాండ, గిరాయిగుట్టతాండ, చించోడ్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వంటి పార్టీలను నమ్మి ఓటు వేశారని, ఒక ప్రజా సేవకుడిగా మీ ముందుకు వచ్చిన తనను ఆదరించి గెలిపించాలని కోరారు. ప్రజలకు సేవ చేయాలని మంచి సంకల్పంతో వచ్చిన తనను ఎన్నో అవమానాలకు, ఇబ్బందులకు గురిచేశారని ఆయన వాపోయారు. తనపై ఎన్ని కుట్రలు చేసినా ప్రజల గుండెల్లో మాత్రం తనను ఎవ్వరూ చెరిపేయలేరని, ప్రజలందరూ తనకు అండగా నిలవడం ఎంతో సంతోషకరమని ఆయన అన్నారు. దోచుకుని దాచుకునే వారికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని, ప్రతి ఒక్కరూ సింహం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. ప్రచారంలో కొమురక్క ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఇస్నాతి శ్రీనివాస్, అనిల్, విష్ణువర్ధన్‌గౌడ్, గణేష్, శ్రీనివాస్‌గౌడ్, భాను, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో కసిరెడ్డి ఘనవిజయం ఖాయం

బ్రాహ్మణపల్లిలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 19): ఇచ్చిన హామిలను విస్మరించి ఏకపక్ష విధానాలతో అన్నివర్గాలను వేదనకు గురిచేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో ప్రజలంతా తమ ఓటుద్వారా తగిన గుణపాఠం చెప్పనున్నట్లు మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య అన్నారు.ఈనెల 30న జరిగే పోలింగ్‌లో నియోజకవర్గ ప్రజలందరి ఆధరాభిమానాలతో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో ఆదివారం సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య ఆధ్వర్యంలో కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్ధతుగా గడప గడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలుచేసే సంక్షేమ పథకాలతో పాటు ప్రజాసంక్షేమాన్ని కాంక్షించి మెనిఫెస్టోలో కాంగ్రెస్ పొందుపర్చిన పథకాలను ఆయన ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా సర్పంచ్ లక్ష్మయ్య మాట్లాడుతూ పార్టీలతో నిమిత్తం లేకుండా అన్నివర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డికి మద్ధతు ఇస్తున్నందున డిసెంబర్ 3న వెలువడే అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కల్వకుర్తి కాంగ్రెస్ వశం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్‌లు నారకట్ల వెంకటయ్యయాదవ్ , జెల్ల లక్ష్మయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు జెల్ల యాదయ్యగౌడ్ (సి.ఎం), సిరగోని సత్యంయాదవ్, రాజగోని రమేష్,, జెల్ల కొండల్‌గౌడ్, జెల్ల చంద్రయ్యగౌడ్ , జెల్ల రమేష్‌గౌడ్, , పులికంటి వంశీ, యూత్ కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు రాజగోని అంజియాదవ్, నాయకులు పులికంటి వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే పేదల జీవితాల్లో వెలుగులు

★ఎమ్మెల్సీ కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షులు

★అభినందించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి,కాంగ్రెస్‌నేత సూధిని కొండల్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 19): కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలోనే పేదల జీవితాల్లో వెలుగులు నింతాయని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. నియంతపాలకుల అసమర్థ విధానాలకు విసుగుచెందిన అన్నివర్గాల ప్రజలు కాంగ్రెస్‌ను ఆధరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షులు నాగిల్ల యాదయ్య, బిఆర్ఎస్ నాయకులు తోడేటి యాదయ్యయాదవ్, రెడ్డమోని పాండు తదితరులు ఆదివారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి,కాంగ్రెస్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, బొజ్జ సాయిరెడ్డిల ఆధ్వర్యంలో కల్వకుర్తి కాంగ్రెస్ అ భ్యర్థి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన నాగిల్ల యాదయ్యకు కసిరెడ్డి నారాయణరెడ్డి కాండువా కప్పి సాధరంగా కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా నాగిల్ల యాదయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా దళిత సమాజికవర్గ సంక్షేమానికి అమలుచేస్తున్న పథకాల్లో బిఆర్ఎస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షులుగా ఉన్న తనకు కనీస సమాచారం ఇవ్వడం లేదన్నారు. బిఆర్ఎస్ విధానాలు నచ్చకనే కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన నాగిల్ల యాదయ్యను మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, బొజ్జ సాయిరెడ్డిలు అభినందించారు.

# కేసిఆర్ నీచ పాలనకు చమర గీతం పాడాలి

## జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

మక్తల్, రూరల్ మేజర్ న్యూస్: మక్తల్ పట్టణ కేంద్రంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాది రెడ్డి జలంధర్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మక్తల్ పట్టణ కేంద్రంలో రోడ్ షో కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ ఉపాధ్యక్షురాలు డి కె అరుణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య పట్టణ నాయకులు పాల్గొన్నారు.అనంతరం డీకే అరుణ మాట్లాడుతూ... తెలంగాణ చేసే నిచ రాక్షస పాలన గురించి రైతులకు జరుగుతున్న అన్యాయం గురించి ప్రజలకు వివరిస్తూ, పేద ప్రజలకు న్యాయం చేయాలనే ఉద్దేశంలో సకల జనుల సౌభాగ్య తెలంగాణ పేరుతో పేదలకు ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా భారతీయ జనతా పార్టీ మెనిఫెస్టో తయారు చేసి మన ముందుకు తీసుకొని వచ్చింది.

# బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి సాధ్యం

**-అభివృద్ధి చేసిన భారాసకు పట్టం కట్టండి -బీజేపీవి మతతత్వ రాజకీయాలు -కాంగ్రెస్,బిజెపి వస్తే అన్ని కుటుంబాల్లో చీకట్లే -వెలుగులు రావాలంటే కారు గుర్తుకు ఓటేయాలిడాక్టర్ రంజిత్ రెడ్డి ,టి.ప్రకాష్ గౌడ్**



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 19):రాజేంద్రనగర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేసే దిశగా ప్రజలు ఆలోచించాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్ రంజిత్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కోరారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం అత్తాపూర్ డివిజన్ సిఖ్ చౌనిలోని గురుద్వార్ మందిరాన్ని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సిక్కుల మాత పెద్దలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం అత్తాపూర్ డివిజన్ పరిధిలో ఇంటింటి పెరుగుతూ ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు.ఈ సందర్బంగా డాక్టర్ రంజిత్ రెడ్డి,టి.ప్రకాష్ గౌడ్ లు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు...75 ఏళ్లలో జరగని అభివృద్ధి తొమ్మిదిన్నర సంవత్సరాలలో జరిగిందని,మళ్ళీ బీఆర్ఎస్ ను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు.దేశంలో బీఆర్ఎస్‌తో భారీ రాజకీయ మార్పులు వస్తాయన్నారు. కేసీఆర్ వంటి నాయకుడు దేశానికి అవసరమన్నారు. రాష్ట్రం అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి దేశానికే ఆదర్శమన్నారు.మతతత్వ పార్టీలను నమ్మొద్దన్నారు. బీజేపీ సర్కారు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో చెప్పాలని ప్రశ్నించారు.యువకులను రెచ్చగొట్టడం మాని ఉద్యోగాల కల్పనపై దృష్టి సారిం చాలని బీజేపీ నేతలకు సూచించారు.అభివృద్ధికి మారుపేరైన అధికార బీఆర్ఎస్ కు మరోసారి భారీ మెజారిటీతో పట్టం కట్టాలని కోరారు.కొందరు నాయకులు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తారని,ఎన్నికలు పూర్తి కాగానే కనపడకుండా వెళతారని,అలాంటి వారిని నమ్మి మోసపోవద్దని ఆయన పేర్కొన్నారు. బిజెపి,కాంగ్రెస్ వస్తే కరెంట్ లేక గ్రామాలన్నీ చీకట్లో మగ్గడం గ్యారంటీ అని,ఇది ప్రజలు గుర్తించుకుని వెలుగులు పంచే బీఆర్ఎస్ కు ఓటు వేయాలని కోరారు.వెలుగు కావాలో, చీకటి కావాలో ప్రజలే తెల్చుకోవాలన్నారు.గత తొమ్మిదిన్నర సంవత్సరాల క్రితం రాజేంద్రనగర్ ఏ విధంగా ఉందో ప్రస్తుతం ఎలా అభివృద్ధి చెందిందో ప్రజలు ఒక్కసారి ఆలోచించాలన్నారు.ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల్లో ఎవరు అభివృద్ధికి తోడ్పడుతారో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు.గత ఐదు సంవత్సరాలు ఎక్కడా కనిపించనివాల్లు ఇప్పుడు ఓట్ల కోసం ఇక్కడ వచ్చి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని ముఖ్యమంత్రి కేసీఆరే అవుతారని ఇందులో ఏమాత్రం అనుమానం లేదన్నారు.మరోసారి అవకాశమిచ్చి ఆశీర్వదిస్తే రాజేంద్రనగర్ ను మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్ల హయాంలో రాజేంద్రనగర్ అభివృద్ధి చెందలేదని,పదేళ్లలో రూపు రేఖలు మార్చామని





వివరించారు.ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాజేంద్రనగర్ అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు.నియోజకవర్గం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తొమ్మిదిన్నర సంవత్సరాల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక పథకాలను ప్రవేశపెట్టినట్లు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సిక్కుల మాత పెద్దలు,అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వనం శ్రీరామ్ రెడ్డి,మిద్దెల సురేందర్ రెడ్డి, సురేష్ రెడ్డి, చెరుకుఅమరేందర్, పి.ఎం రెడ్డి, శివశంకర్, శ్రీధర్ రెడ్డి, శివారెడ్డి, రవి,ఎం. నరేష్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్‌తోనే నిరుపేదలకు న్యాయం

**తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ సర్కారే**

**అధికారంలోకి రాగానే ఉద్యోగాలుమాజీ కౌన్సిలర్ కోరని దయానంద్ ( డేవిడ్)**





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 19):కాంగ్రెస్‌తోనే నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందుతాయని రాజేంద్రనగర్ మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్ ( డేవిడ్) పేర్కొన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్ పరిసర బస్తీలలో ఇల్లిల్లు తిరుగుతూ ఓటర్లను పలుకరించారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల గురించి వివరిస్తూ...హస్తం గుర్తుకు ఓటేసి కస్తూరి నరేందర్ ముదిరాజును గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా కోరని దయానంద్ ( డేవిడ్) మాట్లాడుతూ...కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆడబిడ్డ వివాహానికి కల్యాణలక్ష్మి పథకంతోపాటు తులం బంగారం కానుకగా ఇవ్వనున్నట్లు వివరించారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు.ఈ సారి కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే కావాల్సినంత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.భారాస నాయకుల అవినీతి,భూకబ్జాలపై తీవ్రంగా విమర్శించారు..నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి అధికారంలోకి రాగానే ఉద్యోగాలు ఇచ్చేందుకు కృషి చేస్తోందన్నారు. ప్రజల సంక్షేమంకోసం పాటుపడే కస్తూరి నరేందర్ ముదిరాజ్ ను ఒక్కసారి ఆదరించాలని కోరారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కంటే సొమ్ము చేసుకున్నది ఎక్కువ అని ఆరోపించారు.భారాస అభ్యర్థి ప్రకాష్ గౌడ్ కు ఓటమి భయం పట్టుకుందన్నారు.తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌తోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలతో పేదలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ రాబోతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివముదిరాజ్ ,సత్యనారాయణ,నరేష్,అర్జున్, చంద్రశేఖర్,కె. శ్రీనవాస్,ఎస్.నరేష్, మధుసూధన్, నాగార్జున,ప్రవీణ్ యాదవ్,వెంకటేష్,అర్జున్ యాదవ్, దామోదర్, రాఘవేందర్, విజయ్,మణికాంత్ రెడ్డి, సుమంత్,ఆర్యన్,దున్నునా,వేణు తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటకలో గెలిచాం-తెలంగాణలో గెలుస్తాం

**-ప్రతి భారతీయుడు గుండెల్లో కాంగ్రెస్ పార్టీ నిలిచింది -జల్ పల్లిలో ఉన్న పేదలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది -మహేశ్వరంలో సబితమ్మకు తగిన గుణపాఠం చెబుతాం -జల్ పల్లి,శ్రీరామ కాలనీ,పహాడీ షరీఫ్ రోడ్ షోలో కేఎల్ఆర్**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్19):కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ హామీలతో కర్ణాటకలో గెలిచి హామీలు నెరవేర్చి ప్రతి భారతీయుడి గుండెల్లో కాంగ్రెస్ పార్టీ నిలిచిందని అలాగే తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో గెలుస్తుందని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ, జల్ పల్లి గ్రామం,పహాడీ షరీఫ్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో తో పాటు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారం నిర్వహిస్తున్న కేఎల్ఆర్ కు స్థానిక మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు.కాలనీలోని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఏళ్ల తరబడి జల్ పల్లిలో అభివృద్ధి జరగక మురికి కాలువలో జీవిస్తున్నామని స్థానిక ప్రజలు లక్ష్మారెడ్డికి వివరించారు.ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి కేఎల్ఆర్ మాట్లాడుతూ.హైదరాబాద్ మహానగరం అభివృద్ధి చెందిన, నగరానికి కూతవేటు దూరంలో ఉన్న జల్ పల్లి మున్సిపాలిటీలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. సోనియమ్మ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబం చేతిలో బంధి అయితే,మహేశ్వరం సబితమ్మ చేతిలో బందీ అయిందని అన్నారు.నేడు మహేశ్వరం ప్రజలకు విముక్తి కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పేదలకు అన్ని వసతులు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి తీరుతామని ఆయన తెలిపారు. మహేశ్వరంలో బిఆర్ఎస్ నాయకురాలు సబితమ్మ ఎన్ని కుతంత్రాలు చేసిన కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఆపలేరన్నారు.మంత్రి సబితమ్మ తనయుడు భూకబ్జాలు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, జరగబోయే ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత గ్యారంటీ పథకాలు అమలు కావడం లేదని ఇక్కడ బిఆర్ఎస్ నేతలు అనడం సరికాదన్నారు. ఇప్పటివరకు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి చూపించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు.బిఆర్ఎస్ నాయకులు అబద్ధపు మాటలు మానుకోవాలని హితవు పలికారు.జరగబోయే ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటు వేసి మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ





గెలిచిన వెంటనే జల్ పల్లి రూపురేఖలు మారుస్తానని ఓటర్ల మహాశయులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్నా రవికుమార్, జల్ పల్లి కాంగ్రెస్ నాయకులు నవీన్ గౌడ్,మల్లు,అహ్మద్ భామ్,అబ్దుల్ భారీ,యూసుఫ్ ఖాదిరి, ఫజిల్, సుజన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధికి పట్టం కట్టండి

**పనిచేసే వారిని గుర్తించి అభివృద్ధికి పట్టం కట్టండి..మాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్ దాస్ గౌడ్**





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 19):రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మరోమారు ఆశీర్వదించి అభివృద్ధికి పట్టం కట్టాలనిమైలార్ దేవులపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్ దాస్ గౌడ్ ప్రజలను కోరారు. మైలార్ దేవులపల్లి డివిజన్ టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని మైలార్ దేవులపల్లి,ఎన్టీఆర్ నగర్, ఊర గుట్టతో పాటు పరిసర ప్రాంతాలలో ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి పథకాలను వివరిస్తూ ఆదివారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా టి.ప్రేమ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ...పనిచేసే వారిని గుర్తించి అభివృద్ధికి పట్టం కట్టాలని తెలిపారు.వేల కోట్లతో రాజేంద్రనగర్ నియోజకవర్గ రూపురేఖలు మార్చినట్లు తెలిపారు.ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు కనిపించని వారు ఎన్నికలు రాగానే వస్తున్నారని, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు నియోజకవర్గంలో ఆసరా పెన్షన్లు,రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి అనేక రకాల సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అందించినట్లు వివరించారు. ఎన్నికల తర్వాత తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం, కేసీఆర్ బీమా, 400కే గ్యాస్ సిలిండర్ అందించడంతో పాటు గృహలక్ష్మి, బీసీ బంధు, దళిత బంధును అర్హులైన వారికి దశల వారీగా అందజేయనున్నట్లు వెల్లడించారు.ఈ నెల 30న జరిగే ఎన్నికల పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ గ్యారెంటీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తోకల సుధాకర్ రెడ్డి, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.